# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 15-11-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:82 పేజీలు:6 వెల: రూ.1/-


## ఏసీ గదుల్లో ఉండేవాళ్లు కావాలో.. మీతో ఉండే ఎండల తిరిగే దయన్న కావాలో ప్రజలు ఆలోచన చేయాలి : మంత్రి ఎర్రబెల్లి

సీఎం కేసీఆర్ దయ, మీ ఆశీర్వాదంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాను. మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తిలో నిర్వ హించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వద సభలో సీఎం కేసీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నన్ను మంత్రిగా చూడకుండా దయన్న అంటూ మీ మనిషిగా చూసుకున్నారు.మీరిచ్చిన బలంతో పోటీపడి నియోజకవర్గంలో అభివృద్ధి చేశానన్నారు. కరోనా సమయంలో ఎవరైనా అక్కరకొచ్చారా? అని ప్రశ్నించారు. నేను ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడుకున్నాను. అంబులెన్సులు, నిత్యావసర సరకులు అందించాను. రెండు వేల మందిని బతికించానని పేర్కొన్నారు. మీ కండ్ల ముందు ఉంటా. ఇంటి ముందర ఉంట. ఏ రాత్రి కష్టం వచ్చినా మీకు తోడుగా ఉంటానని హామీనిచ్చారు.

ఏసీ గదుల్లో ఉండేవాల్లో కావాలో మీతో ఉండే ఎండల తిరిగే దయన్న కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాను. సంగెం టెక్స్‌టైల్స్ పార్కులో ఉద్యోగాలు ఇప్పించేందుకు శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే నూట యాభై గ్రామాలకు నీళ్లు ఇచ్చాం. మరో ఇరవై గ్రామాలకు నీరందిస్తాం.

## ఈనెల 30న పోలింగ్.. తమ ఓటు ఉన్నదా? లేదా? తెలుసుకోండి

హైదరాబాద్, నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): ఈనెల 30న పోలింగ్ జరగనున్నది. ఇప్పటికే ఓటు హక్కు నమోదు ప్రక్రియ కూడా పూర్తయింది. రాష్ట్రంలో 3.26 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్టు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ నేపథ్యంలో తమ ఓటు ఉన్నదా? లేదా? ఓటు ఉంటే పోలింగ్ స్టేషన్ ఎక్కడ? అన్న విషయాలను తెలుసుకోవటం తప్పనిసరి. ఈ నేపథ్యంలో ఓటు ఉన్నదో, లేదోనన్నది https:// electoralsearch.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. ఈ వెబ్‌సైట్‌కు వెళ్లి పేరు, ఇతర వివరాలు నమోదు చేయడం ద్వారా, ఓటరు కార్డు నంబర్ నమోదు చేయడం ద్వారా, ఫోన్ నంబర్ ద్వారా ఓటుకు సంబంధించిన వివరాలు పొందవచ్చు. ఓటు హక్కు ఉంటే వివరాలన్నీ కనిపిస్తాయి. పేరు, తండ్రి పేరు, ఓటరు కార్డు నంబర్, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గం, పోలింగ్ కేంద్రం, ఓటరు జాబితాలో సీరియల్ నంబర్ ఉంటాయి. ఈ వివరాలను ప్రింట్ తీసుకోవచ్చు. ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ఇన్‌స్టాల్ చేసుకొని ఓటరు వివరాలు నమోదు చేయడం, ఓటరు గుర్తింపు కార్డు నంబర్ ఎంటర్ చేయటం, బార్ కోడ్, క్యూఆర్ కోడ్ ద్వారా ఓటు ఉన్నదో, లేదో తెలుసుకోవచ్చు. పోలింగ్ స్టేషన్ గురించి తెలుసుకోవటానికి కూడా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌లో ఓటరు కార్డు నంబర్ నమోదు చేయడం ద్వారా పోలింగ్‌స్టేషన్‌ను తెలుసుకోవచ్చు. నో యువర్ పోలింగ్ స్టేషన్‌పై క్లిక్ చేస్తే అక్కడ ఓటరు కార్డు నంబర్ అడుగుతుంది. ఎంటర్ చేస్తే అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రం, పోలింగ్ స్టేషన్ నంబర్, సీరియల్ నంబర్, పోలింగ్ స్టేషన్ అడ్రస్ చూపిస్తుంది.

## చిన్నారి కిడ్నాప్, రేప్ కేసులో నిందితుడికి మరణ శిక్ష

### - ఎర్నాకుళం పోక్సో కోర్టు సంచలన తీర్పు



కొచ్చి నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కేరళలోని అలువలో జరిగిన చిన్నారి కిడ్నాప్, రేప్ కేసులో నిందితుడు అష్ఫక్ ఆలమ్ కు ఎర్నాకుళం పోక్సో కోర్టు మరణశిక్షను విధించింది. ఆ కేసులో జడ్జి కే సోమన్ తన తీర్పును ఇవాళ వెలువరించారు. ప్రాసిక్యూషన్ చేసిన వాదనలను కోర్టు అంగీకరించింది. ఇది అత్యంత అరుదైన కేసు అని, నిందితుడికి ఎటువంటి క్షమ అవసరం లేదని, సమాజానికి అతనో సమస్య అని కోర్టు తెలిపింది. 110 రోజుల పాటు ఆ కేసులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. చిల్డ్రన్స్ డే సందర్భంగా తీర్పును వెల్లడించారు. ఆధారాలను ధ్వంసం చేసినందుకు అష్ఫక్‌కు అయిదేళ్ల జైలుశిక్ష విధించారు. మైనర్‌కు డ్రగ్స్ ఇచ్చినందుకు మూడేళ్ల శిక్ష, మైనర్‌ను రేప్ చేసినందుకు జీవితకా జైలుశిక్ష, మర్డర్ చేసినందుకు మరణశిక్షను విధిస్తున్నట్లు కోర్టు చెప్పింది. 7,70,000 జరిమానా చెల్లించాలని నిందితుడికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## ప్రజా అవసరాలు తీర్చడమే బీఆర్ఎస్ లక్ష్యం : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



హైదరాబాద్, నవంబర్ 14: తెలంగాణ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఉద్భవించిన బీఆర్ఎస్ పదేండ్లలోప్రజా అవసంాలను తీర్చడంలో ముందంజలో ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ అతహుల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లిం, మైనార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రజలందరికీ అందుబాటులో ఉండే పార్టీ బీఆర్ఎస్ ఒక్కటేనని వెల్లడించారు. నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. వీడీసీసీ రోడ్లు, అత్యాధునిక వీధిదీపాలు, హైమాస్ లైట్లు వేయించామని వివరించారు. బీఆర్ఎస్ ఉత్తుత్తి హామీలు ఇవ్వదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి అనేక పథకాలు ప్రవేశపెట్టారని, వీటితో ఎంతో మంది లబ్ధిపొందుతున్నారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలను నమ్మవద్దని కోరారు. యువత ఉపాధి కల్పనకు అన్ని రకాలుగా కృషి చేశానని వందలాది మహిళా పొదుపు సంఘాలు క్రియాశీలకంగా ఉన్నాయని తెలిపారు. చిరువ్యాపారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తనను మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్‌గౌడ్, ఫజల్ అలీ, సన్నాఉల్లా, ఖలీల్, అజీజ్, అన్వర్ పాల్గొన్నారు

నేటి కందం- నేటికి అందం

కం॥ వెలయించినవట్టొగతులను
తలచితలచి జాతిజనుల ధర్మపథమునన్
కలసి మెలసి జరుపగ వలె
కల గిరిజన జనుల జాతి గౌరవ దినమున్!!



-రాధశ్రీ

(నవంబరు 15 జనజాతీయ గౌరవ దినం..)

సెల్:9494481210

## ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటేయ్యాలి : సీఎం కేసీఆర్



ఇబ్రహీంపట్నం, నవంబర్ 14: తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటేయ్యాలి అని ముఖ్యమంత్రి కేసీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

బావుల కాడ మీటర్లు పెట్టాలని మోదీ బెదిరించాడు. చచ్చినా పెట్టను అని చెప్పాను. మీటర్లు పెట్టాలి.. బిల్లులు వసూళ్లు చేయాలన్నాడు. పెట్టను అని చెప్పాను. సంవత్సరానికి రూ. 5 వేల కోట్లు బడ్జెట్ కట్ చేస్తా అని అంటే కట్ చేసుకో అని మోదీకి చెప్పాను. ఐదేండ్లకు రూ. 25 వేల కోట్లు మనకు వచ్చేవి కట్ చేసిండు మోదీ. అయినా కూడా నేను కాంప్రమైజ్ కాలేదు.. మీటర్లు పెట్టలేదు. 24 గంటల కరెంట్ ఆపలేదు. రేపు బీజేపోడు వచ్చి ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగతడు. ఎందుకు వేయాలి మనం బీజేపీ ఓటు. దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీ మంజూరు చేసింది కేంద్రం. మనం దేశంలో భాగం కాదా..? ఒక కాలేజీ అన్న మనకు ఇవ్వొద్దా..? ఇవ్వలేదు. ప్రతి జిల్లాకో నవోదయ పాఠశాల పెట్టాలని చట్టం ఉంది. ఆ చట్టాన్ని కూడా ఉల్లంఘించాడు మోదీ. నవోదయ పాఠశాలల కోసం 100 ఉత్తరాలు రాశాను. మన ఎంపీలు పార్లమెంట్‌లో గడిబిడి చేసింద్రు. మెడికల్ కాలేజీ, నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి. మీరు వీటిపై చర్చ చేయాలి. ఆగమాగం ఓటు వేయొద్దు. విచక్షణతో ఓటేస్తే మనకు మేలు జరుగుతది అని కేసీఆర్ తెలిపారు.

### అప్పుడు ఎంత మొత్తుకున్నా లాభం లేదు

పెద్ద ప్రమాదం పొంచి ఉంది. పొరపాటున కాంగ్రెస్ వస్తే అప్పుడు నేను కూడా చేసేది ఏమీ ఉండదు. కాంగ్రెస్ నేతలు ఓపెన్‌గా చెప్తున్నారు.. ఏం దాచి చెప్పట్లేదు. మేం ఓపెన్‌గా చెప్పంగ కూడా ప్రజలు మాకు ఓటేశారు. మా పాలసీ ఇదే.. ఇంప్లీమెంట్ చేస్తామని చెప్తారు. అప్పుడు ఎవడేం చేయాలి. ఎంత మొత్తుకున్నా లాభం లేదు. ప్రజాస్వామ్యంలో పరిణితి పెరిగి, ఆలోచనా శక్తితో ఏది మంచిది, ఏది చెడ్డది అని ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు.

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖచిత్రం మారిపోతది

మంచిరెడ్డి కిషన్ రెడ్డి సుమారు రూ. 700 కోట్లతో రోడ్లన్నీ అభివృద్ధి చేశారు. కొన్నింటిని డబుల్ చేశారు. మంచి ఎమ్మెల్యే ఉన్న వద్ద మరింత అభివృద్ధి జరగాలని కోరుకోవడంలో తప్పు లేదు. అద్భుతమైన రీజినల్ రింగ్ రోడ్డు వస్తుంది. దీంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ముఖచిత్రం మారిపోతది. కలెక్టరేట్ ఇక్కడే ఏర్పాటు చేసుకున్నాం. కోహెడలో పండ్ల మార్కెట్ మీ నియోజకవర్గంలో వస్తున్నది. లక్ష మందికి ఉద్యోగాలు కల్పించే ఫాక్స్ కాన్ పరిశ్రమ కూడా ఇక్కడే వస్తుంది. 600 ఎకరాల భూమి తీసిపెట్టాం.. పొల్యూషన్ లేని ఇండస్ట్రీ పెట్టాలని ఎమ్మెల్యే కోరారు. మీకు గ్యారెంటీగా వస్తాయి. ఎవడు ఆపిన ఆగవు. హైదరాబాద్ పక్కనే ఉంది కాబట్టి జాగ చూపిస్తే ఆ పరిశ్రమోడు కాలు మొక్కి ఇక్కడికి వస్తడు. అవన్నీ జరుగుతాయి. ఇవన్నీ జరగాలంటే కిషన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి. దళిత బంధు ఎక్కువ మోతాదులో ఇచ్చేందుకు కృషి చేస్తాను. ఇప్పటికే అన్ని ఆఫీసులు తెచ్చి పెట్టుకున్నాం. నియోజకవర్గానికి మంచి భవిష్యత్ ఉంది అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

### పది హెచ్‌పీ మోటర్ కొనాలంటే ఎంత డబ్బు కావాలి..? ఎవడు కొనిస్తడు..? సీఎం కేసీఆర్ ఫైర్..

'రైతులు 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా? ఈ మోటర్ ఎవరు కొనివ్వాలే. తెలంగాణలో 30లక్షల పంపుసెట్లు ఉన్నయ్. 30లక్షల 10హెచ్‌పీ పంపుసెట్లు కొనాలంటే ఎంత డబ్బు కావాలి? ఈ పంపుసెట్లు కొనాలంటే వీని తాత ఇస్తడా? అయ్య ఇస్తడా? ఎక్కడి నుంచి రావాలి' అంటూ సీఎం కేసీఆర్ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. ఇబ్రహీపట్నం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్.. కాంగ్రెస్ నేతల వ్యవహారశైలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని మీకే ఇచ్చింది..

సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ 'హేరాపేరీ లేకుండా.. ఒకరి భూమిని ఒకరు కాజేయకుండా.. ఎవరికి కోపం వచ్చినా కిందిమీద చేయకుండా ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చాం. ఈ పోర్టల్‌తో రైతులు ఇవాళ నిశ్చింతగా ఉన్నరు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం కాబట్టి.. గవర్నమెంట్ తన వద్ద ఉన్న అధికారాన్ని మీకు అప్పగించింది. మీ భూమిపై యజమాన్యం మీ చేతుల్లో ఉంది. మీ బయోమెట్రిక్ పెడితే తప్ప మీ భూమిని మార్చే అధికారం రాష్ట్రంలో ముఖ్యమంత్రికి కూడా లేదు. ఇవాళ పెరిగిన భూముల ధరలకు.. ఒకవేళ ధరణి లేకపోతే వీఆర్వోలు చేసిన గోల్‌మాల్‌కు ఎన్ని హత్యలు అయితుండే.. ఎంత గందరగోళం జరుగుతుండే.. ఎంత గడబిడ జరుగుతుండే. ధరణి పుణ్యమాని ఎవరి భూమి వాళ్లకే ఉన్నది. ఎవడూ ఎరాపేరి చేసే అవకాశం లేదు' అన్నారు.

### ఇది ప్రమాదకరం.. ప్రజలు ఆలోచించాలి..

'ధరణితోనే రైతుబంధు, రైతుబీమా, వడ్ల డబ్బులు వస్తున్నయ్. కానీ, రాహుల్‌గాంధీ, పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క మాట్లాడుతున్నరు. కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తరట. వేస్తరు సంతోషమే.. తర్వాత రైతు బంధు డబ్బులు ఎలా వస్తయ్. కాంగ్రెస్ రాజ్యం వస్తే మళ్లీ పాత పద్ధతే వస్తది. ఇది ప్రమాదకరం. ప్రజలు ఆలోచించాలి. ఇబ్రహీంపట్నంలాంటి చోట గందరగోళం జరిగిపోతయ్. మళ్లీ దళారులు, పైరవీకారులు వస్తరు. ఎల్లయ్య భూమి మల్లయ్యకు రాసి.. మల్లయ్యది పుల్లయ్యకు రాసి జుట్లు ముడేసి.. కోర్టులచుట్టూ తిరుగుతూ లక్షల రూపాలు ఖర్చు పెట్టుకోవాలి. ఇదే కదా జరిగేది. మరి ధరణి ఉండాలా? పోవాల్నా? ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామన్న వారిని ఏం చేయాలి. ధరణి ఉండాలంటే ఇబ్రహీంపట్నంలో కిషన్‌రెడ్డి గెలవాలి. ఎవరు గెలువాలో ప్రజలు మీరే ఆలోచించాలి' అంటూ పిలుపునిచ్చారు.

### రైతుబంధు దుబారనా?

'ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆయన మాట్లాడుతున్నడు. కేసీఆర్‌కు ఏం పని లేదు. ప్రజలు కట్టిన పన్నులన్నీ రైతుబంధు పెట్టి దుబారా చేస్తున్నడు అంటున్నడు. రైతుబంధు దుబారానా? రైతుబంధు ఉండుడు కాదు.. కిషన్‌రెడ్డిని గెలిపిస్తే రూ.16వేలు అవుతుంది. కిషన్‌రెడ్డి గెలిస్తే బీఆర్ఎస్ గవర్నమెంట్ వస్తది. ఇవన్నీ విషయాలపై గ్రామాల్లో చర్చ పెట్టాలి. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో చర్చ పెట్టాలి. పీసీసీ అధ్యక్షుడు కరెంటుపై చెబుతున్నడు. అమెరికాలో చెప్పిండు. ఇక్కడ చెబుతున్నడు. పట్టుబట్టి చెబుతున్నడు. రైతులకు 24గంటల కరెంటు వేస్ట్ ఇస్తున్నడు కేసీఆర్ అంటున్నడు' అంటూ విమర్శించారు.

### మూడు గంటలతో పొలం పారుతదా..?

24 గంటలు అవసరం లేదు. మూడు గంటలు ఇస్తే చాలు అంటున్నడు. మూడు గంటలతో పారుతుందా? కాంగ్రెస్ గెలిస్తే మూడు గంటలు కాదు.. 10హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలట. రైతులు 10హెచ్‌పీ మోటర్ పెట్టుకుంటడా? ఈ మోటర్ ఎవరు కొనివ్వాలే. తెలంగాణలో 30లక్షల పంపుసెట్లు ఉన్నయ్. 30లక్షల 10హెచ్‌పీ పంపుసెట్లు కొనాలంటే ఎంత డబ్బు కావాలి? ఈ పంపుసెట్లు కొనాలంటే వీని తాత ఇస్తడా? అయ్య ఇస్తడా? ఎక్కడి నుంచి రావాలి. వాళ్లు ఉన్నప్పుడు కరెంటు ఇవ్వచేత కాలేదు.. ఇవ్వలేదు. నేను వ్యవసాయం చేస్తున్నా కాబట్టి రైతుల బాధేందో బతుకేందో నాకు తెలుసు'నన్నారు.

## గిరిజనులను ఓటు బ్యాంకుగా చూస్తున్న కాంగ్రెస్ : మోదీ



భోపాల్, నవంబర్ 14: గిరిజనులను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఓటు బ్యాంకుగా పరిగణిస్తే తాము మాత్రం వారి సంక్షేమానికి పాటుపడతామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని జబువ జిల్లాలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో గిరిజన జిల్లాల్లో వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తామని, కేజీ నుంచి పీజీ వరకూ బాలికలకు ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నేతలు మధ్యప్రదేశ్‌లో తమ పిల్లల భవిష్యత్ కోసం పాటుపడితే బీజేపీ గిరిజన బిడ్డల భవిష్యత్ కోసం పనిచేస్తోందని అన్నారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాజయం తప్పదని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో కొలువుతీరినా తాను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేయడం, ప్రాజెక్టులు ముందుకు సాగకుండా అడ్డుకోవడమే పనిగా పెట్టుకుంటాయని ఆరోపించారు. దోపిడీ, అవినీతి, వేధింపులు, అసత్యాలే కాంగ్రెస్ పార్టీ ఏకైక అజెండా అని మోదీ దుయ్యబట్టారు. తనకు మూడోసారి అవకాశమిస్తే భారత్‌ను ప్రపంచంలో మూడు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదిగేలా చేస్తామని, ఇది మోదీ గ్యారంటీ అని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం భారత్ అయిదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని, త్వరలోనే మనం మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతామని నిపుణులు చెబుతున్నారని అన్నారు. వేగంగా ఎదుగుతున్న భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లు ఆసక్తి కనబరుస్తున్నారని చెప్పారు.

## జానారెడ్డి మాట మీద నిలబడలేదు.. గులాబీ కండువా కప్పుకోలేదు : సీఎం కేసీఆర్



హాలియా, నవంబర్ 14: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డిపై ముఖ్యమంత్రి కేసీఆర్ మండిపడ్డారు. రెండేండ్లలో కాదు.. నాలుగేండ్లలో 24 గంటల కరెంట్ ఇస్తే.. నేను కాంగ్రెస్ పార్టీ కండువా తీసి, గులాబీ కండువా కప్పుకుంటానని జానారెడ్డి చెప్పారు. ఏడాదిన్నరలోనే 24 గంటల కరెంట్ ఇచ్చాం. కానీ జానారెడ్డి మాట మీద నిలబడలేదు.. ఆయన పార్టీ మారలేదు.. గులాబీ కండువా కప్పుకోలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు. హాలియాలో ఏర్పాటు చేసిన నాగార్జున సాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నుడూ కూడా ధైర్యంతో పని చేసి అన్ని వర్గాలను ఆదుకునే పని చేయలేదు. జానారెడ్డి పెద్ద నాయకుడిగా ఉండే. మినిస్టర్‌గా ఉండే. అపోజిషన్ లీడర్‌గా ఉండే. నేను సీఎం అయిన ప్రారంభంలో కరెంటో కష్టాలు ఘోరంగా ఉండే. మీకు అప్పుడప్పుడు సాగర్ నీళ్లు వచ్చేవి. మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల ప్రజలు వలసపోయారు. పశువులకు గడ్డి లేక కబేళాలకు అమ్మేసి అన్నమో రామచంద్ర అని పొట్ట చేతబట్టుకుని బతుకపోయేది. దుర్భరంగా ఉండే. చాలా కష్టపడి మూడు నాలుగు నెలలు ఆర్థిక నిపుణులతో చర్చించి ముందుకు వెళ్లామని కేసీఆర్ తెలిపారు.

కచ్చితంగా కరెంట్ విషయంలో మంచి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించాం. నేనే అసెంబ్లీలో మాట్లాడుతూ.. రెండేండ్లలో వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తానని ప్రకటన చేశాను. ఆనాడు జానారెడ్డి అపోజిషన్ లీడర్‌గా ఉండే. కేసీఆర్ రెండేండ్లలో కాదు.. నాలుగేండ్లలో కరెంట్ ఇచ్చినా నేను కాంగ్రెస్ కండువా తీసి గులాబీ కండువా కప్పుకుని మీ కార్యకర్తలా పని చేస్తానని మాట్లాడిండు. కానీ ఏడాదిన్నర లోపే 24 గంటల కరెంట్ ఇచ్చాను. నేను సక్సెస్ అయ్యాను. జానారెడ్డి మాట మీద నిలబడలేదు. ఆయన పార్టీ మారలేదు, గులాబీ కండువా కప్పుకోలేదు. గత ఎన్నికల్లో ఉల్టా భగత్ మీద నిలబడ్డారు. మీరంతా జానారెడ్డికి తగిన బుద్ధి చెప్పారు. ఇప్పుడు కూడా పార్టీల వైఖరి గురించి ఆలోచించి నిర్ణయం చేయాలి. అప్పుడే మేలు జరుగుతది. నిజంగా ఎవరి చేతుల్లో ఈ రాష్ట్రం ఉంటే బాగుంటుందో ఆలోచించాలి. మీ నిర్ణయం చాలా జాగ్రత్తగా ఉండాలి అని కేసీఆర్ సూచించారు.

జానారెడ్డి మంత్రిగా ఉండే.. పెద్ద నాయకుడిగా ఉండే.. ఇక ఇప్పుడు కూడా కల కంటున్నాడు ముఖ్యమంత్రి అయితా అని. కానీ ఆయన హయాంలో నాగార్జున సాగర్‌లో ఓ డిగ్రీ కాలేజీ కూడా దిక్కు లేకుండే. నోముల భగత్ ఎమ్మెల్యే అయ్యాక డిగ్రీ కాలేజీ మంజూరు చేశాను. హాలియాలో 50 పడకల దవాఖానా దిక్కు లేకుండే. అది కూడా భగత్ చేయించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గం పరిధిలో రెండు లిఫ్ట్ గిరిగేషన్ పనులు ప్రారంభమయ్యాయి. ఎనిమిది నెలల్లో పూర్తవుతాయి. నేనే వచ్చి ప్రారంభం చేస్తాను అని కేసీఆర్ తెలిపారు.

## వాళ్లదేమో తెలంగాణను గెలవాలనే ఆలోచన.. మనదేమో తెలంగాణను గెలిపించాలన్న ఆలోచన : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 14: ఢిల్లీ నాయకుల సొల్లు పురాణానికి ఆగం కావొద్దు.. వాళ్లదేమో తెలంగాణను గెలవాలనే ఆలోచన.. మనదేమో తెలంగాణను గెలిపించాలన్న ఆలోచన.. తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలనేది మన లక్ష్యం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. నాగోల్‌లోని ఓ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన చేనేత ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

2009లో కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో రెండు హామీలు మాత్రమే ఇచ్చింది. ఒకటి ఆరు కిలోల బియ్యం, రెండోది 9 గంటల కరెంట్. ఆ రోజు వైఎస్ రాజశేఖ్ రెడ్డిని ఓ టీవీ ఆయన అడిగిండు. రెండే ముచ్చట్లు చెప్పినవ్.. వేరే ఏం చెప్పకపోతివి. పెన్షన్ పెంచుత అని చెప్పకపోతివి. రైతులకు సాయం చేస్తానని చెప్పకపోతివి. కేవలం ఆరు కిలోల బియ్యం, 9 గంటల కరెంట్ అని చెప్పారు. ఈ రెండే చెప్పినవి అని అడిగితే.. ఆర్థికంగా కష్టాలు వస్తాయని, బడ్జెట్ లేదని రాజశేఖర్ రెడ్డి చెప్పినట్లు కేటీఆర్ గుర్తు చేశారు.

### సంపద పెరిగిందని పరోక్షంగా ఒప్పుకున్నట్టే కదా..?

అదే కాంగ్రెస్ పార్టీ 2023లో అది ఇది ఇస్తామని పెద్దగా చెబుతున్నారు. మరి పైసలు యేడికెల్లి యెల్తయి.. 2014 నుంచి ఇప్పటి వరకు తలసరి ఆదాయంలో నంబర్ వన్ స్టేట్ తెలంగాణ. సంపద పెంచిది కేసీఆర్.. అదే కాంగ్రెస్ పార్టీకి తాను ప్రభుత్వం నడిపినప్పుడు సంక్షేమ పథకాలు అమలు చేయడం చేతకాలేదు.. కానీ ఇవాళ కేసీఆర్ సంపద పెంచిన తర్వాత మేం అది ఇది ఇస్తాం అని వాగ్దానం చేస్తున్నారు.

అంటే కేసీఆర్ బాగా పని చేశాడని, సంపద పెరిగిందని పరోక్షంగా ఒప్పుకున్నట్టే కదా..? ఇక్కడ పెన్షన్ 4 వేలు ఇస్తా అంటున్న కాంగ్రెస్ పార్టీని రాజస్థాన్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ లో ఎందుకు ఇస్తలేవు అని ప్రశ్నిస్తే గడుసుగా ఏ రాష్ట్రం పరిస్థితి ఆ రాష్ట్రంలో ఉంటది అంటరు. అంటే ఈ రాష్ట్రం పరిస్థితి బాగున్నట్టే కదా..? మంచిగా చేసిన కేసీఆర్ ఉన్నాక మీకు ఎందుకు ఓటేయాలి అని కేటీఆర్ నిలదీశారు.

### సంపద పెంచాలి.. పేదలకు పంచాలి అనేది మా సూత్రం..

సంపద పెంచాలి.. పేదలకు పంచాలి అనేది మా సూత్రం. అభివృద్ధి చేస్తా.. సంక్షేమం చేయను అంటే కుదరదు. పేదవాడి కడుపు మండితే ఇదే రాష్ట్రంలో గతంలో నక్సలిజం వచ్చింది. రేపటి రోజున ఆ పరిస్థితి రావొద్దు.. సమాజంలో అశాంతి ఉండొద్దు అంటే తప్పకుండా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలి.

ఈ రెండు కొనసాగాలంటే తప్పకుండా దృఢమైన నాయకత్వం, స్థిరమైన ప్రభుత్వం ఉండాలి. ప్రతి ఆరు నెలలకు ముఖ్యమంత్రి మారే పరిస్థితి ఉంటే.. పనులు కావు. రాష్ట్రం ఆగమైతది. రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా తయారవుతుంది. అందరం కష్టపడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాలి. ఢిల్లీ నేతల సొల్లు పురాణానికి ఆగం కావొద్దు. వాళ్లదేమో తెలంగాణను గెలవాలనే ఆలోచన.. మనదేమో తెలంగాణను గెలిపించాలన్నది ఆలోచన తెలంగాణను నంబర్ వన్‌లో నిలబెట్టాలనేది మన లక్ష్యం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. కానీ మంచి చేసే నాయకులను ప్రోత్సహించకపోతే నష్టపోయేది మనమే. ఈ ఎన్నికలు తెలంగాణ రాష్ట్రాన్ని ఎవరి చేతుల్లో పెట్టాలని ఆలోచించి ఓటు వేసే ఎన్నికలు అని కేటీఆర్ స్పష్టం చేశారు

## ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం

### -నేడు, రేపు ఏపీలో వర్షాలు

విశాఖపట్నం నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : అండమాన్ పరిసర ప్రాంతాలను అనుకొని ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది ఉత్తర వాయువ్య దిశగా పైనుంచి రేపటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఇది క్రమంగా బలపడి 16వ తేదీ నాటికి వాయువ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించిన తర్వాత తీవ్రవాయుగుండంగా మారుతుంది. తర్వాత దిశను మార్చుకొని ఉత్తర ఈశాన్య దిశగా పయనిస్తుంది. దీని ప్రభావం వల్ల తమిళనాడులో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు, ఒకటి రెండు చోట్ల అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం దక్షిణ కోస్తా జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. రేపు కోస్తా అంతట వర్షాలు పడే అవకాశం ఉంది. 16 17 తేదీల్లో ఉత్తర కోస్తా ఒరిస్సాలో పలుచోట్ల మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి.

# ప్రపంచ పట్టణ జనాభా విస్ఫోటనం చూడనున్నామా?!

ప్రపంచవ్యాప్తంగా 5 లక్షలకు పైగా జనాభా కలిగిన 990 పట్టణాల జనాభా విశ్లేషణ, జనసాంద్రత, భవిష్యత్తు పట్టణీకరణ అంచనాలు లాంటి పలు ఆసక్తికర అంశాలతో కూడిన తాజా నివేదికను ఐరాస ఇటీవల విడుదల చేసింది. 'డెమోగ్రఫియా వరల్డ్ అర్బన్ ఏరియాస్-2022 (ప్రపంచ పట్టణ ప్రాంత జనాభా-2022)' పేరుతో వెలువరించిన నివేదిక ప్రకారం నేడు ప్రపంచ పట్టణ జనాభా దాదాపు 2.36 బిలియన్లు (236 కోట్లు)ఉ ందని, గత ఏడాది ప్రపంచ జనాభాలో 52 శాతం వరకు జనాభా పట్టణాల్లో జీవిస్తుండగా నేడు నగరాల జనాభా 57 శాతానికి పెరగడం గమనించారు.

## ప్రపంచ మెగాసిటీస్:

ప్రపంచవ్యాప్తంగా 10 మిలియన్ల జనాభా దాటిన 44 నగరాలను మెగాసిటీస్‌గా నామకరణం చేశారు. గతంలో 36 మెగాసిటీస్ ఉండగా నేడు 44 వరకు పెరగడం గమనించారు. చైనాకు చెందిన 11 నగరాలు, ఇండియాకు చెందిన 6 నగరాలు, బ్రెజిల్/జపాన్/పాకిస్థాన్/యూయస్ దేశాల్లో 2 చొప్పున మెగాసిటీస్ ఉన్నాయి. ఐదు మిలియన్లకు పైగా జనాభా కలిగిన 97 ప్రపంచ నగరాలను గుర్తించారు. అత్యధిక జనాభా కలిగిన 10 ప్రపంచ మెగాసిటీల జాబితాలో టోక్యో-యొకోహామా, జకార్తా, ఢిల్లీ, గ్వాంజావ్-ఫోషాన్, ముంబాయి, మనీలా, షాంఘై, సావ్ పాలో, సియోల్, మెక్సికో పట్టణాలు ఉన్నాయి.

## అత్యధిక జనాభా కలిగిన భారత నగరాలు:

అత్యధిక జనాభా కలిగిన ప్రపంచ నగరాల జాబితాలో 3వ స్థానంలో ఢిల్లీ, 5వ స్థానంలో ముంబాయ్ మహానగరాలతో పాటు 15వ స్థానంలో కోల్‌కతా, 23వ స్థానంలో బెంగుళూరు, 33వ స్థానంలో చెన్నై , 40వ స్థానంలో హైదరాబాదు మహానగరాలు ఉన్నాయి. వీటితో పాటు పూనె (52వ స్థానం), అహ్మదాబాదు (53), సూరత్(71), లక్నో (99) జైపూర్(111), కాన్పూర్(133), ఇండోర్(156), వారణాసి(161), నాగపూర్(164), పాట్నా (165), అల్లహాబాదు (169), ఆగ్రా(1191), చీండీఘఃర్(22), భోపాల్(226), కొచ్చి(227), తిరువనంతపురం(268), విశాఖపట్నం(235), వడోదరా(236), మీరట్(238), కోజీకోడ్(243), కోయంబత్తోర్(246), మధురై(247), నాసిక్(248), జంషెడ్‌పూర్(271), అలీఘడ్(282), రాంచీ(297), లుధియానా(300), ఔరంగాహాదు(302), జబల్‌పూర్(306), గ్వాలియర్(308), జోద్‌పూర్(309), కన్నూర్(317), బెరైలీ(323), రాజ్‌కోట్(325), గోరక్‌పూర్(328), రాయ్‌పూర్(329), విజయవాడ(331), అసన్‌సోల్(334), మైసూర్(337), తిరుప్పూర్(367), డెహ్రాడూన్(388), సహరన్‌పూర్(395), మలప్పురం(401), అమృత్‌సర్(403), కోటా(411), గౌహతి(430), శ్రీనగర్(431), దుర్గ్-బిలాయ్‌నగర్(443), మొరాదాబాదు(448), తిరుచురాపల్లి(461), భువనేశ్వర్(464), ధన్‌బాదు(468), హుబ్లీ-దార్వాడ్(472), జలంధర్(473), కెల్లమ్(481), సోలాపూర్(490) పట్టణాలు తొలి 500 నగరాల జాబితాలో ఉన్నాయి. వీటితో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన గుంటూరు(580వ స్థానం), వరంగల్(607), నెల్లూరు(674), తిరుపతి(762), కర్నూలు(785), రాజమండ్రి(912వ స్థానం) పట్టణాలు జాబితాలో చోటు చేసుకున్నాయి.

## అల్పాదాయ దేశాల్లో పెరగనున్న పట్టణ జనాభా:

అభివృద్ధి చెందిన అధిక ఆదాయ దేశాల జనాభాతో పోల్చితే అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి దేశాల్లో పట్టణ జనాభా అధికంగా పెరుగుతుందని అంచనా వేశారు. 2100 నాటికి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పట్టణ జనాభా రెట్టింపు అవుతుందని విశ్లేషించారు. 2100 నాటికి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జనాభా 2.5 బిలియన్లు పెరిగి 106 శాతం వృద్ధిని చూపిస్తాయని వెల్లడించారు. పట్టణ జనాభా అమెరికా, యూరోప్ దేశాలు, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ లాంటి దేశాల్లో 122 మిలియన్ల పట్టణ జనాభా తగ్గవచ్చని తెలుస్తున్నది.

పల్లెను వదిలి పట్నం బాటను పట్టనున్న వలస బతుకులతో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు మసకబారి ఆహార అభద్రత రాజ్యమేల వచ్చు. నగరాల వెలుగున ఆకర్షణలతో పట్టణాల చుట్టు మురికి కూపాలు వెలుస్తున్నాయి. నగరాల ఆకాశహర్మ్యాల పునాదుల్లో శ్రామికవర్గ అస్థిపంజరాలు చెమట చుక్కల వాసన వస్తున్నది. పని, పిల్లల చదువులు, చిరు వ్యాపారం, పండ్ల బండి, నిర్మాణ రంగం, పరిశ్రమల్లో కూలీలు, అసంఘటిత రంగ శ్రమలు, వీధి వ్యాపారాలు లాంటి కారణాలతో గ్రామీణ భారతం పట్టణాలకు పయనం అవుతున్నది. రాబోయే రోజుల్లో పల్లెలు అంతరిస్తూ పట్టణ విస్తీర్ణాలు పెరగనున్నాయి. గ్రామ నగర సమతుల్యత దెబ్బతిన్నపుడు సుస్థిరాభివృద్ధి కుంటుపడి, సమాజంలో అశాంతి రెక్కలు విప్పవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# మహిళా బిల్లులపై మైనారిటీ మోర్చా షుక్రియ మోడీ జీ సంతకాల సేకరణ




విజయవాడ నవంబర్ 14(ఎక్స్ ప్రెస్ న్యూస్ (త్రిబుల్ తలాక్,మెహరం ఉచిత హాజ్ యాత్ర, మహిళా బిల్లుల పై మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో జాతీయ మోర్చా మహిళా నాయకురాలు డాక్టర్ జాఫ్రిన్ మెహుజా బిన్ రాష్ట్ర మైనారిటీ నాయకులు ,మహిళలు.. మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. జాతీయ మైనార్టీ మోర్చాశాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను ప్రధానికి ధన్యవాదాలు తెలుపుతూ జిల్లా కలెక్టర్ల కార్యాయాలయాల్లో మోడీజి శుక్రియా వినతి పత్రాలు సమర్పించారు. అనంతరం రాష్ట్ర కార్యాలయంలో ఫ్లెక్సీ పై షుక్రియ మోడీ జీ అని సంతకాల సేకరణ చేసిన మైనారిటీ మోర్చా మహిళా నాయకులు... ఈ సంతకాల సేకరణ ను మైనార్టీ మోర్చా జాతీయ నాయకురాలు డాక్టర్ జాఫ్రిన్ మెహుజా బిన్ ప్రారంభించారు. వందల సంఖ్యలో తరలి వచ్చిన ముస్లిం మహిళలు సంతకాలు చేసారు. బిజెపి మహిళా మోర్చా జాతీయ నాయకురాలు డాక్టర్ జాఫ్రిన్ మెహజా బిన్ మీడియా తో మాట్లాడుతూ త్రిబుల్ తలాక్,మెహరం ఉచిత హాజ్ యాత్ర, మహిళా బిల్స్ పై మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతు ప్రతి రాష్ట్రంలోను ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే అస్సాం, త్రిపుర, ఒరిస్సా చత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాల్లో చేయడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ అధ్వర్యంలో మైనారిటీ లను పెద్దపీట వేశారు దశాబ్దాల తరబడి పరిష్కారం కాని సమస్యలకు ప్రధాని నరేంద్రమోదీ పరిష్కారం చూపారు. నరేంద్రమోదీ వెనకనే ముస్లిం మహిళలు ఉన్నారు. ముస్లిం మహిళలకు నరేంద్రమోదీ పెద్ద పీట వేశారన్నారు.త్రిబుల్ తలాక్ ద్వారా పెళ్ళయిన ఆడపిల్లలకు తలాక్ ఇవ్వకుండా త్రిబుల్ తలాక్ బిల్లు తీసుకువచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కుతున్నదన్నారు. ఈ బిల్లు తీసుకుని రావడం లో నరేంద్రమోదీ సాహసోపేతం ప్రదర్శించారన్నారు అదేవిధంగా పేద ముస్లింలు హజ్ యాత్రకు కేంద్రం ఇస్తోన్న సహకారం ప్రతి ముస్లిం మరవరన్నారు అదేవిధంగా పార్లమెంటు లో మహిళా బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించిన తీరు యావత్తు మహిళా లోకం మరవదన్నారు. మహిళలు ప్రధాని నరేంద్రమోదీకి నీరాజనాలు పట్టాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి డైనమిక్ లీడర్ అని శ్లాఘించారు. పురందేశ్వరి గతంలో మైనార్టీ విభాగానికి ఇంచార్జిగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం నుండి విజయవాడ కలెక్టరేట్ కు వెళ్లి వినతిని అందించారు. కలెక్టరేట్ లోని డిఆర్ ఓ వినతి పత్రాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాషా, కార్యదర్శి యాస్మిన్, జాతీయ మైనార్టీ మోర్చా సూఫీ సంవాద్ చైర్మన్ సయ్యద్ అబ్రార్ అహ్మద్, సయ్యద్ కరీముల్లా, ఖాజా ఆలీ తదితరులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

# అంబర్ పేట ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ముప్పిడి వాసుదేవరావు

అంబర్ పేట నవంబర్ (ఎక్స్ ప్రెస్ న్యూస్); నియోజకవర్గం ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పారీ ట(ఐపీసి) ఎమ్మెల్యే అభ్యర్థిగా ముప్పిడి వాసుదేవరావు బరిలో నిలిచారు. సోమవారం అంబర్ పెట్ పార్టీ కార్యాలయం లో మీడియా తో మాట్లాడుతూ మాతృ ప్రేమ పరిపాలన అందించడం కోసం ప్రజల వద్దకు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ వెళుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో అవినీతి టిఆర్ఎస్ పాలను అంతం చేయాలనీ వాసుదేవరావు పిలుపు నిచ్చారు. బిజెపి, మజిలీస్, బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒకటేనని ప్రజా సమస్యలను పట్టించుకోవడం లో విఫలమైనాయని విమర్శించారు. గోసంరక్షణ ,మద్యపాన నిషేధం కోసం తమపార్టీ కట్టుబడి ఉందని అన్నారు. టిఆర్ఎస్ పాలన తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా నాశనం చేసిందని సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితిని కల్పించిందన్నారు. ఇండియన్ ప్రజా కాంగ్రెస్ అభ్యర్థిగా ఆశీర్వదించాలని, నాకు ఓటు వేసి గెలిపించాలని వాసుదేవ రావు విజ్ఞప్తి చేసారు.

# ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందేలా చర్యలు చేపట్టాలి

**- రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్**
**-ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ నోడల్ అధికాఋ లను నియమించాలి**
**-పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ ఏర్పాటు పూర్తిచేయాలి**
**-సి విజల్ యాప్ వినియోగంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించాలి**

**ఓటరు స్లిప్పుల పంపిణీ, వెబ్ క్యాస్టింగ్ నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి**

మెదక్, నవంబర్ 14:(నేటి నిజం ప్రతినిధి): ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పు అందేలా ఖచ్చితమైన కార్యాచరణను జిల్లాలో అమలు చేయాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ , మంగళవారం సి ఇ ఓ కార్యాలయము హైదరాబాద్ నుండి ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.

వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో లో మెదక్ జిల్లా నుండి జిల్లా ఎన్నికల / కలెక్టర్ రాజర్షి షా రాజర్షి షా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

ఈ సందర్భముగా రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించు కోవాలని, దీనికి అవసరమైన మేర యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని, స్థానికంగా అందుబాటులో ఉండేకంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఓటరు స్లిప్పులు అందలేదని గతంలో అనేక ఫిర్యాదులు ఉన్నాయని, వీటి నివారణ కోసం ఎన్నికల కమిషన్ ముందస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందని, పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు స్లిప్పుల ముద్రణ చేసి వాటి పంపిణీ పకడ్బందిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారిని నియమించాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ ను రాజకీయ పార్టీలప్రతినిధులకు ముందస్తుగా తెలియజేయాలని, బి.ఎల్.ఏ లను సైతం ఓటరు స్లిప్పుల పంపిణీలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీపై ప్రతి రోజూ నివేదికలు సమర్పించాలని, ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు జాబితా పై వచ్చిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యల వివరాల రిజిస్టర్ కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థులకు, వారి అనుచరులకు సి విజల్ యాప్ పై అవగాహన కల్పించాలని, సి విజల్ యాప్ ను విస్తృతంగా వినియోగించడం వల్ల పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అరికట్టేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల / కలెక్టర్ రాజర్షి షా రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లా లోని 034-మెదక్ , 037 నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ముద్రణ జరిగిందని, పంపిణి కి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ,ఇఆఓ సందీప్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# పీయూష్ గోయల్ ఫెర్మాంట్‌లో టెస్లా ఫ్యాక్టరీ ద్వైపాక్షిక సమావేశాలు

న్యూఢిల్లీ, నవంబర్ 14:కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ మరియు జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ 13 నవంబర్ 2023న యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో చేరుకున్నారు. అధికారిక పర్యటనను ప్రారంభించి, వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రి టెస్లా ఫ్యాక్టరీని సందర్శించారు ఫ్రీమాంట్‌లోని యూనిట్ మరియు టెస్లా గ్రూప్ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో ఇంటరాక్ట్ అయింది.

తరువాత రోజులో, మంత్రి హర్ ఎక్సలెన్సీ అంబాసిడర్ కేథరీన్ తాయ్, యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రిప్రజెంటేటివ్, హిస్ ఎక్సలెన్సీ మిస్టర్. డుక్గెన్ అహ్న్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, వాణిజ్య మంత్రి మరియు హిస్ ఎక్సెలెన్సీ మిస్టర్. గాన్ కిమ్ యోంగ్ మరియు వాణిజ్య మంత్రితో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. పరిశ్రమ, సింగపూర్.

ఈ మంత్రివర్గ సమావేశాల సందర్భంగా, ఇండో-పసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్‌వర్క్ (ఐపిఇఎఫ్), ద్వైపాక్షిక వాణిజ్యం మరియు వాణిజ్య సంబంధాలను మరింత మెరుగుపరిచే మార్గాలు మరియు మార్గాలు, డబ్ల్యుటిఓకు సంబంధించిన విషయాలు మరియు పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన ఇతర అంశాల క్రింద సంభావ్య సహకారం గురించి మంత్రి చర్చించారు. తన సింగపూర్ మరియు దక్షిణ కొరియా సహచరులతో పరస్పర చర్చ సందర్భంగా, మంత్రి వరుసగా ఒమెఎఉం మరియు అఇఖం సమీక్షలను త్వరితగతిన ముగించాలని సూచించారు.

రౌండ్ టేబుల్‌లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శక్తి, తయారీ, లాజిస్టిక్స్, సాంకేతికత మొదలైన డొమైన్‌లతో సహా జూలోని అనేక రకాల పరిశ్రమల నుండి వెంచర్ క్యాపిటలిస్ట్‌లు మరియు వ్యవస్థాపకులు హాజరయ్యారు. ఇంటరాక్టివ్ సెషన్‌లో, మంత్రి పాల్గొనేవారితో విస్తృత చర్చలు జరిపారు మరియు భారతదేశంలో వ్యాపారాన్ని సులభతరం చేయడానికి భారత ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలను హైలైట్ చేశారు.

పర్యటన సందర్భంగా, వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రి మూడవ వ్యక్తి మంత్రివర్గ సమావేశంలో మరియు ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకారం యొక్క నిశ్చితార్థాలలో పాల్గొంటారు. ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని పటిష్టం చేసేందుకు, వాణిజ్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆయన పర్యటన సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్తలు, అమెరికా అధికారులు, పరిశ్రమల ప్రముఖులతో కూడా సంభాషించనున్నారు.

ఆహ్వానము
నవ్య సాహితీ సమితి
(స్థాపితం : 1952)
ప్రముఖ కవి, తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కార గ్రహీత
డా॥ మాదిరాజు బ్రహ్మానందరావు గారు రచించిన
"వింటూ ఉంటే చెబుతూ ఉంటా"
పద్య మౌక్తికాలు (రెండు, మూడు, నాల్గవ భాగాలు)
గ్రంధావిష్కరణ సభ
20 నవంబరు 2023, సోమవారం సాయంత్రం 6.00 గం॥లకు
శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం, సుల్తాన్ బజార్, హైదరాబాదు.
ముఖ్య అతిథి : డా॥ కె.వి. రమణాచారి గారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు
సభాధ్యక్షులు : డా॥ ఆచార్య ఫణీంద్ర గారు, ప్రముఖ కవి, అధ్యక్షులు, నవ్య సాహితీ సమితి
గౌరవ అతిథులు : ప్రొ॥ కొంకా యాదగిరి గారు, ప్రముఖ సాహితీవేత్త, పూర్వాధ్యక్షులు, తెలుగు అకాడమి
డా॥ పెరంబదూరు శ్రీరంగాచార్య గారు, ప్రముఖ సంస్కృతాంధ్ర పండితులు
గ్రంథ పరిచయం :
రెండవ భాగం : డా॥ సంగనభట్ల నరసయ్య గారు
మూడవ భాగం : డా॥ యం. దత్తాత్రేయ శర్మ గారు
నాల్గవ భాగం : శ్రీ విహారి గారు (జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి)
ఆత్మీయ అతిథులు : శ్రీ తుమ్మూరి రామమోహనరావు గారు
శ్రీ తాళ్ళపల్లి మురళీధర్ గౌడ్ గారు
వేమరాజు విజయ కుమార్, సమన్వయకర్త, నవ్య సాహితీ సమితి
శ్రీమతి యం. లక్ష్మిమానస, ప్రధాన కార్యదర్శి, నవ్య సాహితీ సమితి



## మోహినీ అలంకారంలో దర్శనమిచ్చిన అలమేలుమంగ

తిరుపతి, నవంబర్ 14: కార్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తిరుచానూరు శ్రీ పద్మావతి అలమేలు మంగ మోహినీ అలంకారంలో పల్లకీలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలోని కృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు.

కాగా తిరుమల లో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న 70,902 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 22,858 మంది దర్శనం చేసుకున్నారు.

# మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజకీయం ప్రస్థానం మొత్తం, అవినీతి, అక్రమాల మయం

**-మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్**

హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజకీయం ప్రస్థానం మొత్తం, అవినీతి,అక్రమాలు, వెన్నుపోటు తో కూడుకున్నవని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికలప్రచారం లో భాగంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ ఇలాంటి వాళ్ళకు మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు ఓటు తో బుద్ధి చెప్పాలని శ్రీరాములు యాదవ్ పిలుపు నిచారు.. కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొంది పార్టీ కి వెన్ను పోతూ పొడిచి అక్రమంగా సంపాదించిన ఆస్తులు కాపాడుకోడానికి, సి బీ ఐ కేసుల నుండి తపించుకోవటానికి, అధికార బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన సభితా ఇంద్రారెడ్డి ప్రజా ద్రోహి అని విమర్శించారు.. చెరువుల సుందరికరణ పేరు తో కబ్జాలు చేయించిదని శ్రీరాములు యాదవ్ ఆరోపించారు. వీటన్నిటికి సబితా కొడుకు సూత్రదారి ఐతే ఆమె పాత్రదారి అని విమర్శించారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలిచి తీరుతుందని,బిఆర్ఎస్ అక్రమదారులు ఖబ్జాకోరుల సంకెళ్ళు వేయిస్తామని అన్నారు.

# టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు

తిరుపతి, నవంబర్ 14:టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. జీవో నెంబర్ 114 ప్రకారం విధివిధానాలకు లోబడి.. టీటీడీలో అర్హులైన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. పాలకమండలి నిర్ణయాలను ఆయన వెల్లడించారు. పాదిరేడులో టీటీడీ ఎంప్లాయిస్ ఇంటి స్థలంలో.. గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి 25 కోట్ల 67 లక్షలు వెచ్చించినట్టు చెప్పారు. అలాగే.. 130 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన అదనపు స్థలంలో.. గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి 17 కోట్ల రూపాయలతో టెండర్‌కు ఆహ్వానం పలికారు. టీటీడీలోని ప్రతి ఉద్యోగితో పాటు రిటైర్డ్ ఉద్యోగితో సహా ఇంటిస్థలం బ్రహ్మోత్సవ బహువానంగా 14 వేలు అందిస్తున్నట్టు చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగులకు 6 వేల 850 రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు స్పష్టం చేశారు. పుదిపట్ల జంక్షన్ నుంచి వకుళమాత ఆలయం వరకు 21 కోట్ల 10 లక్షలతో రోడ్డు నిర్మాణానికి టెండర్ ఆమోదం తెలిపారు. అలాగే.. స్విమ్స్ ఆస్పత్రి పునర్నిర్మాణానికి 197 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. స్విమ్స్ లో న్యూరో, కార్డియో విభాగాల కోసం నూతన భవనాల నిర్మాణానికి 77 కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. కరీంనగర్‌లో శ్రీవారి ఆలయం నిర్మాణానికి 15 కోట్ల 54 లక్షలు మంజూరు చేశారు. టీటీడీ శిల్ప కళాశాలలో సంప్రదాయ కలంకారీ, శిల్ప కళలను నేర్పే సాయంకాలం కళాశాల ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో కాలినడక భక్తులకు వన్యమృగాల దాడి భయం కలుగుతున్న నేపథ్యంలో.. నడకదారుల్లో వన్యమృగాల నుంచి భక్తులకు భద్రత కల్పించేందుకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. భద్రతా పరికరాలు కొనుగోలుకు మూడున్నర కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. అలాగే.. శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్నట్టు చెప్పారు.

# నిరుద్యోగులను మోసం చేసిన కెసిఆర్

**-కాంగ్రెస్ యువ నాయకుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**



సూర్యాపేట నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్):తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని యువ నాయకుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిఅన్నారు. సూర్యాపేట పట్టణంలోని 4వ వార్డు దుబ్బా తండాలో 100 గిరిజన కుటుంబాలు అయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలుసకల జనుల సంక్షేమానికి గీటు రాయి ల పని చేస్తాయని అన్నారు ప్రతినెలా రూ.2500 రూ.500కే గ్యాస్ సిలిం డర్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.15000 (రైతులు, కౌలు రైతులకు), రూ.12000 (వ్యవసాయ కూలీలకు వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఉ రూ.5 లక్షలు,ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలం లో తెలంగాణ ఇంటర్నేష నల్ స్కూల్స్, రూ.4000 నెలవారీ ఫించన్ రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా తదితర అంశాలు తెలంగాణ ప్రజా సంక్షేమానికి ఇతోదికంగా దోహదం చేస్తాయని ఆయన అన్నారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గారిని సూర్యాపేట నుంచి గెలిపించాలాని ఆయన కోరారు.

# ప్రతిపక్షాల వాగ్దానాలు చూసి మోసపోవద్దు

**- భువనగిరి శాసనసభ్యులు టిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి**

యదాద్రి భువనగిరు నవంబర్ 14(ఎక్స్ప్రెస్ న్యూస్); ప్రతిపక్ష కాంగ్రెస్ బిజెపి వాగ్దానాలు నమ్మి మోసపోవద్దని భువనగిరి శాసనసభ్యులు బీ ఆర్ఎస్ అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు అయన భువనగిరి మండలం వాడాయి గూడెం గ్రామం లో బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆశీర్వాదాల తో బోనగిరి నియోజకవర్గాన్ని అంచలంచలుగా అభివృద్ధి చేసుకుంటూ పోతుంటే ఎన్నికల ముందు వచ్చిన ప్రతిపక్ష పార్టీలు కల్లబొల్లి వాగ్దానాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నాయని అన్నారు. ఎన్ని మాటలు చెప్పినా బోనగిరి ప్రజలు నమ్మరని తిరిగి మరోసారి భువనగిరిలో బిఆర్ఎస్ విజయం సాధిస్తుందని అదేవిధంగా రాష్ట్రంలో కూడా కెసిఆర్ గారి ఆధ్వర్యంలో హ్యాట్రిక్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని ఆయన అన్నారు . స్థానిక సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ మాట్లాడుతూ, తమ గ్రామ అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్న శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి కి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో తమ గ్రామం నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు గుండు ముత్తయ్య గౌడ్ ఉపసర్పంచ్ పోశెట్టి గౌడ్ గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు జక్కుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# 16న రాయలసీమ హక్కుల దినోత్సవం.. బొజ్జా దశరథరామిరెడ్డి



కర్నూలు, నవంబర్ 14: శ్రీబాగ్ ఒడంబడిక 86వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 16న నిర్వహిస్తున్న రాయలసీమ హక్కుల దినోత్సవ సభను విజయవంతం చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నవంబర్ 16న రాయలసీమ హక్కుల దినోత్సవ సభ నిర్వహణ ఆవశ్యకతను దశరథరామిరెడ్డి వివరించారు.

సరిగ్గా 86 సంవత్సరాల క్రితం నవంబర్ 16, 1937లో మద్రాస్ నగరంలో "శ్రీబాగ్" అనే పేరు గల ఇంటిలో రాయలసీమ పత్రం హక్కుల పత్రంపై ఆంధ్ర, రాయలసీమ నాయకులు సంతకాలు చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయా లని గత కొన్ని సంవత్సరాలుగా సమితి అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తున్నామని, అందులో భాగంగా న్యాయ రాజధాని, సాగునీటి హక్కులు, ప్రాజెక్టుల నిర్మాణాలపై శాసనసభలో ఇచ్చిన హామీలను బొజ్జా ప్రస్తావించారు.

రాయలసీమ ఎడారిగా మారకుండా, ఈ చీకటి చట్టాన్ని అడ్డుకోవడానికి పాలకులపై ఒత్తిడి పెంచే దిశగా నంద్యాల పట్టణం శ్రీనివాసనగర్ లోని రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయం ప్రక్కన నవంబర్ 16న చేపడుతున్న రాయలసీమ హక్కుల దినోత్సవ సభలో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, రైతులు, ప్రజలందరూ పెద్దఎత్తున సభలో పాల్గొని విజయవంతం చేయాలని దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, వై.యన్.రెడ్డి, కొమ్మా శ్రీహరి, మహేశ్వరరెడ్డి, పట్నం రాముడు, భాస్కర్ రెడ్డి, షణ్ముఖరావు, క్రిష్ణమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం.. వివేక్ వెంకటస్వామి

ఆదిలాబాద్, నవంబర్ 14:తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి అన్నారు.

మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ఎన్నికల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికునిలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూల రాజిరెడ్డి, మైదం రవి, చెన్న సూర్య నారాయణ, తదితరులు ఉన్నారు.

# గుండెపోటుతో సబ్ జైల్ ఖైదీ మృతి

అమరావతి, నవంబర్ 14:సబ్ జైల్లో ఉంటూ అనారోగ్యానికి గురై ఖైదీ మృతిచెందిన సంఘటన ఇవాళ చోటుచేసుకుంది.

నంద్యాల సబ్ జైల్లో ఉన్న ఖైదీ కురువ వెంకటరమణ (50)కు గుండెపోటు రావడంతో.. సోమవారం రాత్రి ఆయనను కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన మరణించారు.

విశాఖపట్నంకు చెందిన కురువ వెంకటరమణ ఓ కేసు విషయంలో నంద్యాల సబ్ జైల్లో ఉంటున్నారు. కాగా ఈనెల 11వ తేదీన గుండెపోటు రావడంతో ఆయనను కర్నూలు జిల్లా వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించగా.. హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు వెల్లడించారు.

# సెలైన్-సోడా సరస్సుల వంటి విపరీతమైన పరిస్థితులలో జీవించి ఉన్న చమత్కారమైన గ్రీన్ ఆల్గా వెనుక మాలిక్యులర్ మెకానిజంను ఇన్‌స్పైర్ ఫ్యాకల్టీ డీకోడ్ చేస్తుంది

న్యూఢిల్లీ, నవంబర్ 14: అత్యంత సెలైన్-ఆల్కలీన్/హైపంోస్మోటిక్ పరిస్థితులకు ఫిజియోలాజికల్ అనుసరణను ఆశ్రయించడం ద్వారా పికోసిస్టిస్ సాలినరమ్ అని పిలువబడే అతి చిన్న ఆకుపచ్చ శైవలాలలో ఒకటి అత్యంత కఠినమైన పరిస్థితులను ఎలా తట్టుకుంటుంది అనే రహస్యాన్ని ఒక యువ పరిశోధకుడు వెల్లడించాడు. మైక్రోఅల్గల్ బయోప్రొడక్ట్‌లు మరియు మొక్కలలో ఉప్పు సహనాన్ని పెంచడం వంటి బయోటెక్నాలజికల్ అప్లికేషన్‌ల కోసం భవిష్యత్తులో మంచి అభ్యర్థికి ఇది మార్గం సుగమం చేస్తుంది.

గ్లోబల్ కార్బన్ సైకిల్‌లో వాటి ప్రాముఖ్యత కారణంగా కార్బోనేట్‌లు భౌగోళిక శాస్త్రవేత్తలు, జీవశాస్త్రవేత్తలు మరియు వాతావరణ శాస్త్రవేత్తలకు చాలా ఆసక్తిని కలిగిస్తాయి. అకర్బన కార్బన్‌ను జీవశాస్త్రపరంగా సేంద్రీయ కార్బన్‌గా మార్చే ప్రక్రియ, కార్బన్ ఫిక్సేషన్ అని పిలుస్తారు, ఇది మన గ్రహం మీద పారామౌంట్ బయోజెకెమికల్ పరివర్తనగా విస్తృతంగా గుర్తించబడింది.

డాక్టర్ జ్యోతి సింగ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఆూ) యొక్క ఇన్‌స్పైర్ ఫ్యాకల్టీ ఫెలో, ఎక్స్‌ట్రోఫైల్స్ పట్ల మక్కువ కలిగి, సూక్ష్మజీవుల జీవితాన్ని అన్వేషించారు, కిరణజన్య సంయోగక్రియ సైనోబాక్టీరియా మరియు కార్బోనేట్ రాళ్ళు మరియు సోడా లేక్స్ వంటి కార్బోనేట్ ఆధిపత్య వాతావరణంలో వృద్ధి చెందుతున్న మైక్రోఅల్గేలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ సూక్ష్మజీవులు, నమ్మశక్యం కాని బహుముఖ, బయోజెకెమిస్ట్రీ, సూక్ష్మజీవుల వైవిధ్యం, జీవిత పరిణామం, ఆస్ట్రోబయాలజీ, పర్యావరణ స్థిరత్వం, బయోటెక్నాలజీ మరియు అంతకు మించిన క్లిష్టమైన



ప్రశ్నలను పరిష్కరించడానికి కీని కలిగి ఉంటాయి.

రాజస్థాన్‌లోని హైపర్‌సలైన్ సోడా సరస్సు సంభార్‌లో కనిపించే ఖ. సాలినరమ్ అనే ఒక జీవి విపరీతమైన వాతావరణాలను తట్టుకుని నిలబడగల సామర్థ్యం వెనుక ఉన్న రహస్యవేమిటన్నది పాండిచ్చేరి విశ్వవిద్యాలయంలోని ఎర్త్ సైన్సెస్ విభాగానికి చెందిన ఫ్యాకల్టీని ఆశ్చర్యపరిచింది.

ఆల్గా ప్రపంచవ్యాప్తంగా సెలైన్-సోడా సరస్సులలో విస్తృతంగా కనుగొనబడినప్పటికీ, ఇది భారతదేశంలో మొదటిసారిగా సంభార్ సరస్సులో మాత్రమే గుర్తించబడింది.

సాలినారం యొక్క స్థితిస్థాపకత యొక్క రహస్యాన్ని పరిశీలిస్తూ, ఆమె తన బృందంతో కలిసి అటువంటి పాలిఎక్స్‌ట్రీమ్ పరిస్థితులలో అనుసరణ యొక్క పరమాణు విధానాలను పరిశీలించింది. హై-త్రూపుట్ లేబుల్-ఫ్రీ క్వాంటిటేషన్ ఆధారిత క్వాంటిటేటివ్ ప్రోటీమిక్స్ పద్ధతి ద్వారా ప్రోటీన్ సమృద్ధిలో మార్పులను అధ్యయనం చేయడం ద్వారా వారు దీనిని నిర్వహించారు.

సోడా సరస్సులలో పాలిఎక్స్‌ట్రీమ్ పరిస్థితులలో ద్రవాభిసరణ అనుసరణ మరియు విస్తరణ కోసం దాని అనుకూలమైన నియంత్రణ విధానాలను బహిర్గతం చేస్తూ ఎక్స్‌ట్రోఫిలిక్ ఆల్గా ఖ. సాలినారం యొక్క ప్రోటీమ్‌పై వారి బృందం మొదటి అంతర్దృష్టులను అందించింది. ప్రత్యేకమైన జీవి అధిక లవణీయత-క్షారత్వానికి కీలక ప్రతిస్పందనగా ఛాపెరోన్ ప్రోటీన్‌లతో పాటు కిరణజన్య సంయోగక్రియ మరియు యఖ సంశ్లేషణను స్పష్టంగా పెంచుతుంది. చాలా కిరణజన్య సంయోగ జీవులలో హైపరోస్మోటిక్ పరిస్థితులలో కిరణజన్య సంయోగక్రియ అణచివేయబడినందున, అధిక సెలైన్-ఆల్కలీన్ స్థితిలో ఖ. సాలినారం ప్రదర్శించిన మెరుగైన కిరణజన్య సంయోగక్రియ గమనించదగినది. (ఫ్రాంటియర్స్ ఇన్ మైక్రోబయాలజీ (సెక్షన్ ఎక్స్‌ట్రీమ్ మైక్రోబయాలజీ)లో ప్రచురించబడిన ఈ ఆవిష్కరణ బయోటెక్నాలజికల్ అప్లికేషన్‌లకు మంచి అభ్యర్థిగా మరియు ఓస్మోటిక్ అడాప్టేషన్ యొక్క పరమాణు విధానాలను అర్థంచేసుకోవడానికి ఒక నమూనా జీవిగా ఖ. సాలినారమ్‌ను ఉంచింది. బైకార్బోనేట్-ఆధారిత ఇంటిగ్రేటెడ్ కార్బన్ క్యాప్చర్ మరియు బయోమాస్ ఉత్పత్తి కోసం ఈ మైక్రోఅల్గా యొక్క ప్రత్యేక లక్షణాలను కూడా బృందం ఉపయోగించుకుంది. ఈ ఇన్‌స్పైర్ ఫ్యాకల్టీ ఫెలో చేసిన పరిశోధన స్థిరమైన మరియు వనరుల-సమర్థవంతమైన బయోటెక్నాలజికల్ ప్రక్రియల మరింత అభివృద్ధికి సహాయపడుతుంది.

# భువనగిరి అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి

## - అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా

## -బిజెపి అభ్యర్థి గుడురు నారాయణ రెడ్డి



యదాద్రి భువనగిరి నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ భువనగిరి శరవేగంగా అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాలని భువనగిరి బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఈరోజు బీబీనగర్ మండలం మక్తానంతరం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ కొత్త ఎంత సమీపంలో ఉన్న భువనగిరి నియోజకవర్గం ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉన్నప్పటికీ కెసిఆర్ ప్రభుత్వ విధానాలు ఎమ్మెల్యే అసమర్థతో అభివృద్ధి సాధించలేకపోయిందని శరవేగంగా భువనగిరి అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తనకు శాసన సభ్యుడిగా అవకాశం ఇస్తే నియోజకవర్గంలోని ప్రతి పల్లె భవిష్యత్ ముఖచిత్రాన్ని మార్చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల బిజెపి బిజెవైఎం మహిళ మోర్చా నాయకురాళ్లు గ్రామ బిజెపి నాయకులు పలువురు పాల్గొన్నార

# టీచర్లను నియమించకపోతే స్కూళ్లకు తాళాలు వేయండి- ఎమ్మెల్యే దూలం

అమరావతి, నవంబర్ 14:టీచర్లను నియమించకపోతే స్కూళ్లకు తాళాలు వేయండని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. కృష్ణా జిల్లా నుండి విడిపోయిన తర్వాత కైకలూరు నియోజకవర్గ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మచిలీపట్నంలో జరిగిన ఉమ్మడి కృష్ణా జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఏకరువు పెట్టారు.

ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా వేధిస్తోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీల అనంతరం నియోజకవర్గ పరిధిలోని లంక గ్రామాలు, మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై పట్నాలకు వెళ్లడంతో, ఇక్కడ పని చేసేందుకు ఉపాధ్యాయులెవరూ ముందుకు రాకపోవడంతో ఆయా పాఠశాలలో ఖాళీలు ఏర్పడ్డాయన్నారు. నియోజకవర్గం మొత్తం 200కు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధ్యాయులు నియమించకుండా, ఇక్కడ పనిచేస్తున్న వారిని ఏ విధంగా రిలీవ్ చేస్తారు అంటూ అధికారులను నిలదీశారు.

ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని ప్రశ్నించారు. 40 రోజుల క్రితం ఏలూరులో జరిగిన సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావించానని, అయినా నేటి వరకు పరిష్కారం కాలేదన్నారు. ఉపాధ్యాయులను నియమించకపోతే లంకలు, మారుమూల గ్రామాల్లోని పాఠశాలలకు తాళాలు వేయండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను నియమించడం మీ వల్ల కాదంటే సీఎం కాళ్ల మీద పడి తన నియోజకవర్గంలోని లంక గ్రామాలు, మారుమూల గ్రామాల్లో ఉపాధ్యాయుల విషయాన్ని మొరపెట్టుకుంటానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. విద్యార్థులు చదువు ఏం చేయాలో ఉన్నతాధికారులు ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు.

# సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల మనసు గెలుచుకున్న బీఆర్ఎస్

## -బాగ్ అంబర్ పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఎన్నికల ప్రచారం



హైదరాబాద్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల మనసు గెలుచుకున్న పార్టీ బీఆర్ఎస్ అని అంబర్ పేట శాసనసభ్యులు కాలేరు వెంకటేష్ అన్నారు.మంగళవారం ఆయన బాగ్ అంబర్ పేట లోని శ్రీ మహంకాళి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బుర్జు గల్లి, సకల బస్తీ, వాడల బస్తీ మరియు పోచమ్మ బస్తీల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచార పాద యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన సంక్షేమ పథకాలే తిరిగి మరోసారి కెసిఆర్ ప్రభుత్వ ఏర్పాటుకు గట్టిగా పునాదులు వేశాయని అంబర్పేట్ లో గానీ రాష్ట్రంలో కానీ బీఆర్ఎస్ గెలుపు ఆపే తరం కాంగ్రెస్ బిజెపి పార్టీలతో కాదని అన్నారు.కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి , డీపీ రెడ్డి పద్మావతి రెడ్డి , డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చంద్రమోహన్‌ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు, పార్టీ నాయకులు, మహిళా నేతలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఎమ్మెల్యే బస్తీ ప్రజలను కలుసుకొని, వారికి సీఎం కేసీఆర్ గారు చేసిన మేలును తెలిపి, నవంబర్ 30 న జరిగే ఎన్నికలలో బీఆర్ఎస్ కే ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.తెలంగాణా ఆత్మగౌరవాన్ని నిలిపిన బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి, మళ్లీ కాలేరుకే పట్టం కడతామని వారు తెలిపారు.

# 42వ ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో హెల్త్ పెవిలియన్‌ను ప్రారంభించిన నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వి.కె.పాల్

న్యూఢిల్లీ, నవంబర్ 14:"వాణిజ్య ప్రదర్శన అందుబాటులో ఉన్న మరియు ప్రజలకు అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ సేవల శ్రేణి యొక్క పెరుగుతున్న వేగాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్యం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రదర్శించడానికి అవకాశాన్ని అందిస్తుంది." ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సుధాంష్ పంత్ సమక్షంలో 42వ భారత అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన (ఎమిఈ)లో ఆయుష్మాన్ భవ హెల్త్ పెవిలియన్‌ను ప్రారంభించిన సందర్భంగా ఔమిఎ ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ ఎ ఐ పాల్ ఈ విషయాన్ని తెలిపారు. నేడు. కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ యొక్క ఈ సంవత్సరం పెవిలియన్ యొక్క థీమ్ "వసుధైవ కుటుంబం, వాణిజ్యం ద్వారా యునైటెడ్", అయితే ఆరోగ్య పెవిలియన్ యొక్క థీమ్ "ఆయుష్మాన్ భవ". ఈ సందర్భంగా సభను ఉద్దేశించి డాక్టర్ పాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రత్యేకంగా ఆయుష్మాన్ భవ కింద అందిస్తున్న సమగ్ర ఆరోగ్య పథకాలపై ప్రజలకు తెలియజేస్తూ, నివారణ, నివారణ మరియు పునరావాస ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించిన వివిధ హెల్త్ కియోస్క్‌లను ప్రశంసించారు. పెవిలియన్‌లోని స్టాల్స్‌ను కొనియాడుతూ, వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం మరియు అవసరమైన చికిత్సను పొందడం మరియు ఏదైనా ప్రతికూల ప్రభావాన్ని వీలైనంత వరకు తగ్గించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మంచి ఆరోగ్య పద్ధతులను ఆమోదించడం ద్వారా ప్రజల్లో అవగాహన ప్రవర్తనా మార్పుకు దారితీస్తుందని పేర్కొంటూ, జన్ ఆందోళన్ ఉద్యమం యొక్క సహకారాన్ని డాక్టర్ పాల్ హైలైట్ చేశారు.

సికిల్ సెల్ అనీమియా యొక్క ఇటీవలి చొరవను ఉదహరిస్తూ, డాక్టర్ ఎ.ఐ పాల్ సరైన చికిత్సను నిర్ధారించడానికి మరియు వ్యాధి యొక్క ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి కౌన్సెలింగ్ ద్వారా అవగాహన కల్పించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. యుక్తవయసులో ఉన్నవారి ఆరోగ్య సమస్యపై ప్రతిబింబిస్తూ, "రాబోయే తరానికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడానికి ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం అత్యవసరం" అని పేర్కొన్నాడు మరియు ఈ లక్ష్యాన్ని సాధించడంలో జన్ ఆందోళన్ పాత్రను నొక్కి చెప్పాడు. 1,60,000 ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లను ఏర్పాటు చేయడాన్ని ఆయన ప్రశంసించారు, గ్రామీణ ప్రాంతాలలో సరసమైన మరియు అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో అవి చాలా కీలకమైనవి అని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో ంఃఊం రికార్డులు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.

శ్రీ సుధాన్ష్ పంత్ డిజిటల్ హెల్త్ కార్యక్రమాలపై వాటి సార్వత్రిక ప్రభావం మరియు అనువర్తనాన్ని నొక్కిచెప్పారు. "ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన ద్వారా పేదలకు ఉచిత ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాల చివరి మైలు డెలివరీని ఆయుష్మాన్ కార్డులు నిర్ధారిస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉండే స్టాల్స్‌తో నిమగ్నమవ్వాలని మరియు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో పాల్గొనాలని ఆయన వాటాదారులను కోరారు.

హెల్త్ పెవిలియన్ ఇటీవల ప్రారంభించిన ఖఓ ంః-ముక్త్ భారత్ అభియాన్, నేషనల్ యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ యొక్క వివిధ కార్యక్రమాలు, పథకాలు మరియు విజయాలను ప్రదర్శిస్తుంది. ఇది ఇన్ఫర్మేటివ్ యాక్టివిటీస్, లైఫ్-సేవింగ్ స్కిల్స్, డయాబెటిస్, ఎనీమియా, బ్లడ్ ప్రెజర్, ఃఓఎ మొదలైనవాటికి చెక్ మరియు స్క్రీనింగ్ కోసం వివిధ స్టాల్స్‌ను కూడా కలిగి ఉంది.

ఈ కార్యక్రమంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ భల్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ అడిల్ సెసీ శ్రీమతి రోలీ సింగ్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ చాంగ్‌సెన్, శ్రీమతి హెకాలీ జిమోమి, అదనపు పాల్గొన్నారు. కార్యదర్శి, సీనియర్ అధికారులు మరియు ఇతర ప్రముఖులు.






# మరోసారి ఏలూరు కలెక్టర్‌పై పేర్ని నాని ఫైర్



అమరావతి, నవంబర్ 14: కృష్ణా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన ఏలూరు జిల్లా కలెక్టర్ పై మచిలీపట్నం ఎమ్మెల్యే వెంకట్రామయ్య(నాని)ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవస్థలంటే లెక్కలేనితనంతో ఏలూరు కలెక్టర్ వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మంగళవారం చైర్ పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన మచిలీపట్నంలో జడ్పీ సర్వసభ్య సమావేశం జరగ్గా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్లు, ఏలూరు జాయింట్ కలెక్టర్ హాజరయ్యారు. ఏలూరు జిల్లా కలెక్టర్ గైర్హాజరు కావటంతో పేర్ని నాని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఏలూరు కలెక్టర్, ఆ జిల్లా ఉన్నతాధికారులు గైర్హాజరు కావడంపై ఆనాడు తీవ్ర స్థాయిలో మండిపడడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేశారు.

జిల్లా పరిషత్ రాజ్యాంగ బద్ధమైనదని, సమావేశాలకు కలెక్టర్లు, ఉన్నతాధికారులు తప్పనిసరిగా హాజరు కావాల్సిందే అంటూ ఆనాడు పేర్ని నాని ఇచ్చిన వినతి పత్రంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఏలూరు జిల్లాకు సంబంధించి జడ్పీటీసి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన ఉన్నతాధికారులు హాజరు కాకపోవడంతో ఆ సమస్య మరోసారి పునరావృతమైంది. దీంతో సభలో ఉన్న మచిలీపట్నం శాసనసభ్యులు, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మూడు నెలలకు ఒక్కసారి జరిగే సమావేశాలకు జిల్లా అధికారులు హాజరు కాకపోతే సభ్యులు అడిగే ప్రశ్నలకు ఎవరు సమాధానం చెబుతారంటూ ప్రశ్నించారు. ఇరిగేషన్ బోర్డ్ అడ్వైజరీ కమిటీ సమావేశం పేరుతో గైర్హాజరు కావటం ఎంత వరకు సబబని ప్రశ్నించారు.

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎజెండా పంపిన అనంతరం, అదే రోజు ఐ డి బి సమావేశం ఎలా వేస్తారు అంటూ నిలదీశారు.

ప్రాధాన్యత కలిగిన జడ్పీ సమావేశానికి కలెక్టర్ రాకుండా, కింది స్థాయి అధికారులను కూడా రానివ్వకుండా అడ్డుకుంటున్నారని పేర్ని నాని ఆరోపించారు. దీనిపై జడ్పీ చైర్పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఐ డి బి సమావేశం ఉందని ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు సమావేశానికి రావడం లేదని ఏలూరు జిల్లా కలెక్టర్ లెటర్ పంపించినట్లు తెలిపారు. జడ్పీ సమావేశానికి రాకపోతే సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఎవరు ఇస్తారని ఏలూరు కలెక్టర్ ను ప్రశ్నించినట్లు చెప్పారు. అయితే సీఎంఓ నుంచి ఐడిబి సమావేశం అత్యవసరంగా వెయ్యమని ఆదేశాలు వచ్చినట్లు కలెక్టర్ చెప్పారని పేర్కొన్నారు.

పేర్ని నాని మాట్లాడుతూ? ఇటీవల కొంతమంది ఐఏఎస్ అధికారులు సీఎంఓ నుంచి ఆదేశాలు వచ్చినట్లు చెబుతున్నారని, జిల్లాలో జరిగే సమావేశాలకు అక్కడ నుంచి ఎందుకు ఆదేశాలు వస్తాయి అంటూ ప్రశ్నించారు. కొంతమంది అధికారులు ప్రజాప్రతినిధుల పట్ల లెక్కలేని తనాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.

# అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం...

## -కాంగ్రెస్ అభ్యర్థి కందికి సుజాత వార్నింగ్



ఆదిలాబాద్, నవంబర్ 14: కోట్ల రూపాయలు తీసుకొని పారి పోయారని ప్రచారం చేస్తున్నావ్ నిరుపిస్తావా.. ప్లేస్ సమయం డిసైడ్ చేయి అంటూ సవాల్ చేశారు రాజీనామా చేసిన కాంగ్రెస్ సీనియర్ నేతలు సంజీవ్ రెడ్డి, సుజాత, సాజిద్ ఖాన్ లు. నోరు నాకుంది.. ఎక్కువ మాట్లాడితే ఖబడ్దార్ అంటూ మండిపడ్డారు. ప్రతిష్టను దిగజార్చే విధంగా మాట్లాడితే ఉరుకోము.. కోట్ల రూపాయలు అమ్ముడు పోయావు అనే ఆరోపిస్తున్న కంది శ్రీనివాస్ రెడ్డి నిరూపించక పోతే చెప్పు దెబ్బలు తింటావు అంటూ సుజాత చెప్పు చూపించారు

అదిలాబాద్ సీటు స్థానిక నేతలకు కాకుండా ఎన్ ఆర్ ఐ కంది శ్రీనివాసరెడ్డికి కేటాయించింది.. ఆయన ఒక ప్రచారం సభలో ప్రసంగిస్తూ అభ్యంతరకర వ్యాఖ్యాలు మాజీ నేతలపై చేశారు.. దీనికి స్పందించిన ఈ నేతలు నేడు మీడియాతో మాట్లాడుతూ,స్త్రీలను కించ పర్చిన కంది శ్రీనివాస్ రెడ్డి పోటీ నుంచి తప్పుకోవాలి.. ఇలాంటి నాయకుల్ని నిలదీయాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు..

అలాగే కంది శ్రీనివాస్ రెడ్డిని మహిళల పట్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడొచ్చా అని మాజీ కాంగ్రెస్ నేత సుజాత అన్నారు. ఇంతకు నీవు ఆడదానికి పుట్టినవా.. గాడిదకు పుట్టినవా అని ఆమె ప్రశ్నించారు. మేము ప్రజల పక్షాన పోరాటం చేసింది మేము అని సుజాత తెలిపారు. ప్రజా సేవ అంటే ఏది ఆశించకుండా చేసేది.. నీ ప్రజా సేవ కాంగ్రెస్ టికెట్ కొనుక్కున్నా.. రేవంత్ రెడ్డిని కొనుకున్నా అనే విధంగా ఉంది అని ఆమె మండిపడ్డారు. పాయ శంకర్ కానీ, జోగు రామన్న దోచుకున్నారు అని విమర్శిస్తున్నావు.. మరీ నీవు దొంగ కంపెనీలు పెట్టావు కదా అంటూ మాజీ కాంగ్రెస్ నేత సుజాత ప్రశ్నించారు. తాము కోట్ల రూపాయలు ఖర్చు పెట్టుకుని.. అస్తులు అమ్ముకుని ప్రజలకు సేవ చేశామని మాజీ కాంగ్రెస్ నేత సుజాత తెలిపారు. ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే చెప్పుతో కొడతానంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చెప్పు తీసుకుని కొట్టించుకునే స్థితిరాకుండానే పోటీ నుంచి విరమించుకోవాలని కోరారు సుజాత..

# నగదు కొరతతో పాక్ విలవిల : ఉక్రెయిన్‌కు ఆయుధాల విక్రయం

ఇస్లామాబాద్, నవంబర్ 14: తీవ్ర నగదు కొరతతో ఉక్కిరిబిక్కిరవు తున్న పాకిస్తాన్ 364 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను విక్రయించి సొమ్ము చేసుకుంది. రష్యాతో ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్‌కు ఆయుధాలను సరఫరా చేసేందుకు రెండు అమెరికన్ ప్రైవేట్ కంపెనీలతో పాకిస్తాన్ గత ఏడాది ఆయుధ ఒప్పందం చేసుకుం దని ఓ వార్తా సంస్థ వెల్లడించింది.

రావల్పిండిలోని నుర్ ఖాన్ ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచి బ్రిటిష్ మిలటరీ కార్గో విమానం ఐదు సార్లు ఉక్రెయిన్‌కు ఆయుధాలను చేరవేసిం దని బీబీసీ ఉర్దూ వెల్లడించింది. అయితే ఉక్రెయిన్‌కు ఆయుధ సరఫరాలను చేపట్టలేదని పాకిస్తాన్ చెబుతోంది. అమెరికన్ కంపెనీలు గ్లోబల్ మిలిటరీ, నార్త్‌రాప్ గ్రుమన్‌కు 155ఎంఎం షెల్స్ విక్రయం కోసం పాకిస్తాన్ రెండు కాంట్రాక్టులపై సంతకాలు చేసిందని బీబీసీ కథనం పేర్కొంది.

ఉక్రెయిన్‌కు ఆయుధ సరఫరాలకు సంబంధించి ఈ ఒప్పందాలు గత ఏడాది ఆగస్ట్ 17న ఖరారయాయని తెలిపింది. రష్యా-ఉక్రెయిన్ వార్‌కు సంబంధించి పాకిస్తాన్ తటస్థ వైఖరి అవలంభించిందని, తాము ఉక్రెయిన్‌కు ఆయుధాలను విక్రయించలేదని పాక్ చెబుతోంది. గత ఏడాది ఏప్రిల్‌లో ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వాన్ని కూలదోసి పాలనా పగ్గాలు చేపట్టిన పాకిస్తాన్ డెమొక్రటిక్ మూవ్‌మెంట్ (పీడీఎం) సంకీర్ణ సర్కార్ హయాంలో ఈ ఒప్పందాలు జరిగాయని సమాచారం.

# ఒక్క రైతు కూడా నష్టపోకూడదు- జాయింట్ కలెక్టర్



విజయనగరం, నవంబరు 14 : ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా, అత్యంత పకడ్బంధీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. ఎవరైనా అవకతవకల కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని, మిల్లర్లను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. త్వరలో ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియపై గ్రామ వ్యవసాయ సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సహాయకులకు స్థానిక ఆనంద గజపతి ఆడిటోరియంలో మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీ మయూర్ అశోక్ మాట్లాడుతూ? రైతు శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పకడ్బంధీగా రూపొందించిందని తెలిపారు. రైతు ఎంతో కష్టపడి పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధరను ఇవ్వడం మన బాధ్యత అని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ, సజావుగా ప్రక్రియను నిర్వహించాలని కోరారు. ఎట్టిపరిస్థితిలోనూ దళారుల ను, మధ్యవర్తులను దరిచేరనీయవద్దని స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియ షెడ్యూలింగ్ నుంచి రసీదు ఇచ్చేవరకు ఐదు దశల్లో జరుగుతుందని, ప్రతీ దశనూ పారదర్శకంగా, పకడ్బంధీగా నిర్వహించాలని సూచించారు. తీసుకున్న ధాన్యానికి ఎఫ్.టి.ఓ తయారైన తరువాత, ఆ ధాన్యంతో రైతుకు సంబంధం ఉండదని, అక్కడినుంచి ప్రభుత్వానిదే బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా అధికారి మధుసూదనరావు, సివిల్ సప్లయిస్ డీఎం మీనా కుమారి, వ్యవసా యశాఖ జేడీ వీటీ రామారావు, ఉద్యానశాఖ డీడీ జమదగ్ని, జిల్లా సహకార అధికారి రమేష్, మార్క్‌ఫెడ్ డీఎం విమల, ఇతర అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

## - జిల్లా జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ అధికారి పవన్ కుమార్.



సంగారెడ్డి, నవంబర్ 14 (నేటి నిజం ప్రతినిధి)మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాకు కేటాయించిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, పోలీస్ అబ్జర్వర్ జిల్లా కలెక్టర్ తో కలిసిపొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని, ఎలాంటి సందేహాలు న్న నివృత్తి చేసుకోవాలని, అన్ని విషయాలపై పూర్తి అవగాహనతో నడుచుకోవాలని పొలిటికల్ పార్టీల ప్రతినిధులను కోరారు.

జిల్లా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ ఐపీఎస్ అధికారి ,అదనపు డిజిపి దయాళ్ గంగ్వార్మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఏ విధంగా ఎన్నికల నిర్వ హణ జరుగుతున్న దన్న విషయాన్ని పరిశీలించడానికి వచ్చామని, అన్నిం టిని అత్యంత నిశితంగా పరిశీలిస్తున్నా మన్నారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, తమ బస వివరాలు, ఫోన్ నెంబర్ వివరాలను ఇప్పటికే అందరికీ తెలియజేయడం జరిగిందనా న్నరు. నేరుగా కానీ ఫోన్ ద్వారా కానీ ఫిర్యాదులు/ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

ఎన్నికల వ్యయ పరిశీలకులు కేపీ జయకర్ మాట్లాడుతూ అభ్యర్థులు ఖర్చుచేసే ప్రతి పైసా అభ్యర్థి వ్యయ రిజిస్టర్లో చూపాలని, షాడో రిజిస్టర్ తో వెరిఫై చేస్తామని, ఎప్పటికప్పుడు రికన్సీలేషన్ చేసుకోవాలని తెలిపారు. నిబంధనల మేరకు అభ్యర్థులు నడుచుకోవాలని, ఎన్నికలు పారదర్శ కంగా జరిగేలా సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా పలువురు పొలిటికల్ పార్టీల ప్రతినిధులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

అంతకుముందు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ జిల్లా లో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాలు,ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల ఖర్చుల నియంత్రణ పర్యవేక్షణ, సి విజిల్, సువిధ యాప్, అభ్యర్థులు ఏమి చేయవచ్చు, ఏమి చేయకూడదు అన్న విషయాలపై పూర్తి అవగాహన కల్పించామని అబ్జర్వర్లకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్ సింగ్లా, పవన్ కుమార్, వ్యయ పరిశీలకులు నాజీం జై ఖాన్, కేపీ జయకర్, కే విజయ్ కృష్ణ వేలాన్, పోలీస్ అబ్జర్వర్ దయాల్ గంగ్వార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, గుర్తింపు పొందిన వివిధరాజకీయ పార్టీల ప్రతినిధులు, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి 50 లక్షల రూపాయలు ఇవ్వాల్సిందే..

కర్నూలు , నవంబర్ 14:చెన్నై నుండి సూరత్ కు పోవు రోడ్డులో ఎదురూరు దుద్యాల గ్రామాలలో భూములు కోల్పోతున్న రైతులకు ఒక ఎకరాకు 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో రైతులతో జరిగిన సమావేశంలో రామకృష్ణ తో పాటు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు భూసేకరణ చట్టం ప్రకారం ప్రొసీజర్ అనుసరించలేదని రైతులకు నోటీస్ ఇవ్వడం కానీ గ్రామసభ నిర్వహించడం కానీ వారి సమక్షంలో ధర నిర్ణయించడం కానీ జరగలేదని రైతుల సమక్షంలో ధర నిర్ణయించకుండా బలవంతంగా భూములు సేకరించడం అత్యంత తక్కువ నష్టపరిహారం కేవలం ఎకరాకు ఏడు లక్షల రూపాయలు మాత్రమే ఇవ్వడం అంటే రైతుల గొంతు కోయడం తప్ప మరొకటి కాదని ఆయన విమర్శించారు.మంగళవారం కలెక్టర్ ముందు హాజరైన రైతులు వారి ఆవేదనను వ్యక్తం చేసినట్లు ఆయన తెలిపారు. రిజిస్టర్ వాలివేషన్ ప్రకారం ధర కట్టామని చెప్పి అత్యంత తక్కువ ధర ఉన్నది తీసుకొని నష్టపరిహారం ఇవ్వడం రైతులకు అన్యాయం చేయడం తప్ప మరొకటి కాదని ఆయన విమర్శించారు ఒక ఎకరా కోటిన్నర రూపాయలు చేస్తుందని అటువంటి భూమిని కేవలం 7 లక్షల రూపా యలు నష్టపరిహారం ఇవ్వడం తగునా ఇదేనా రైతు ప్రభుత్వం అంటే అని ఆయన నిలదీశారు ఆర్బిట్రేషన్ సమయంలో కలెక్టర్ పూర్తిగా రైతులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు రైతలందరూ రాజకీయాలతో సంబంధం లేకుండా ఐక్యమై ఇటువంటి అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల నుండి వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లి గోపి రాజీనామా

## -కులాల పేరుతో ఈటల రాజేందర్ రాజకీయం చేయడం సరికాదని హితవు

మెదక్ నవంబర్ 14 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగాయిపల్లి గోపి ఆ పార్టీకి రాజీనామా చేశారు. నర్సాపూర్‌లో బీజేపీ అసమ్మతి నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గోపి మీడియాతో మాట్లాడారు. కులాల పేరుతో ఈటల రాజేందర్ రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. గత 6 నెలల్లో బీజేపీలో సమీకరణాలు మారాయన్నారు. కొత్త వాళ్లు పార్టీలోకి వచ్చిన తర్వాత పార్టీ కలుషితమైందని ఆరోపించారు. కుట్ర పూరితంగానే బండి సంజయ్‌ను పార్టీలో నుంచి తప్పించడం జరిగిందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడే వారికి బీజేపీలో ప్రాధాన్యత లేదని వాపోయారు. భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేయవలసిన పరిస్థితి వస్తాదని అనుకోలేదని ఆవేదన చెందారు. ఇప్పుడు బీజేపీలో తమకు గౌరవం లేదని వెల్లడించారు. తెలంగాణలో ఎమ్మెల్యే (ఓఁం) సీట్లు అమ్ముడుపోతున్నాయని బీజేపీ అధిష్టానం గుర్తించాలని కోరారు. ఇక బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కార్యకర్తల ఫోన్ ఎత్తే పరిస్థితుల్లో లేరని గోపి విమర్శించారు.

# కోటప్పకొండ ఘాట్ రోడ్డుపై ప్రమాదం-అదుపుతప్పి వాహనంబోల్తా..



అమరావతి, నవంబర్ 14:ఏపీలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం కోటప్పకొండ ఘాట్ రోడ్డుపై ప్రమాదం చోటుచేసుకుంది. నంద్యాల జిల్లా గాజులపల్లి గ్రామానికి చెందిన ఓ కుటుంబం వాహనంలో కోటప్పకొండకు వెళ్తుండగా? ఘాట్ రోడ్డులో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న 13 మందితో పాటు వంట సామగ్రి, బ్యాగులు చెల్లా చెదురుగా పడిపోయాయి.

ప్రమాదంలో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించారు. క్షతగాత్రులను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సరైన సమయానికి వైద్యం అందడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. ఎవరికీ ప్రాణహాని లేదని వైద్యులు తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. మరోవైపు పోలీసులు ఘటనా స్థలిని పరిశీలించారు. క్షతగాత్రులు, బాధితుల నుంచి ప్రమాదానికి సంబంధించిన వివరాలను తీసుకున్నారు.

# అభివృద్దే.. మా ఎజెండా.. బీజేపీ అభ్యర్థి దన్ పాల్

నిజామాబాద్, నవంబర్ 14: నిజామాబాద్ నగర అభివృద్దే తమ ఎజెండా అని నిజామాబాద్ అర్బన్ బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. ఇవాళ నిజామాబాద్ నగరం లోని 36వ డివిజన్ హమాలీవాడిలో బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి ఎజెండాగా ముందుకు సాగుతున్నామన్నారు. అవినీతి ప్రభుత్వంతో ప్రజలు ఇన్ని రోజులు ఎన్నో బాధలు చూశారన్నారు. నగరంలో 9 సంవత్సరాల పాలనలో ఎంతో మంది ఇబ్బంది పడ్డారని, వారికి అండగా నిలబడుతానన్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు.

కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మంది లబ్ది పొందారన్నారు 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాక్, అయోధ్య రామ మందిర నిర్మాణం ఇలాంటి ఎన్నో ప్రజల ముందుకు తీసుకొచ్చిందన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఉచిత విద్య, వైద్యంపైన ప్రత్యేక్ష దృష్టి పెడ్తామన్నారు. తన సేవ కార్యక్రమాలతో ప్రజలకు ఎన్నో సంవత్సరాల నుంచి అందుబాటులో ఉంటానన్నారు. బీజేపీలో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాస్టర్ శంకర్, అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్, మురళి, బీజేపీ నాయకులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

# ప్రకాష్ గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..

హైదరాబాద్, నవంబర్ 14: రాజేంద్ర నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ కోరారు. మంగళవారం మణికొండ మున్సిపాలిటీ 10వ వార్డులో ఆమె ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలన్నారు. ప్రకాష్ గౌడ్ ను నాలుగోసారి గెలిపించి అసెంబ్లీకి పంపాలని లక్ష్మీశ్రీ విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రమంతటా బీఆర్ఎస్ ప్రభంజనమే : కోలేటి దామోదర్

హైదరాబాద్, నవంబర్ 14: సీఎం కేసీఆర్ సభలు విజయవంతం కావడంతో విపక్షాలు విలవిలలాడుతున్నాయని, రాష్ట్ర మంతటా బీఆర్ఎస్ ప్రభంజనం కనబడుతుందని తెలంగాణ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ ధీమా వ్యక్తం చేశారు.

ప్రస్తుతం అమలవుతున్న పథకాలతో లబ్ది పొందుతున్న వారు రాష్ట్రంలో ప్రభుత్వం మారితే పథకాలన్నీ ఆగిపోయే ప్రమాదముందనే అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ మానిఫెస్టోలోని అంశాలు ఆయుధాలని పేర్కొన్నారు.

మరోసారి అధికారంలోకి వస్తే ప్రస్తుతం అమలవుతున్న పథకాలతో పాటు మరికొన్ని కొత్త పథకాలు అందజేస్తామని కేసీఆర్ ప్రకటించడాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారని వెల్లడించారు.

ఉచిత కరెంట్, ఇరిగేషన్ పనుల విషయంలోనూ, పెట్టుబడులను ఆకర్షించడంలోనూ కేసీఆర్ తర రాష్ట్ర ప్రభుత్వా కంటే ముందు వరుసలో ఉండడంతో ప్రజల్లో సానుకూలత పెరిగిందన్నారు.బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్న నిర్ణయం ఓటర్లలో స్పష్టంగా ఆయన తెలిపారు.

# గుజరాతీలకు నూతనసంవత్సర శుభాకాంక్షల ను తెలియజేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 14:గుజరాతీ నూతన సంవత్సరం సందర్భం లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ క్రొత్త ఏడాది శుభాకాంక్షల ను తెలిపారు.

ప్రపంచం అంతటా క్రొత్త ఏడాది ని వేడుక గా జరుపుకొంటున్న వారందరి కి ఇవే ప్రధాన మంత్రి శుభాకాంక్షల ను తెలియజేస్తూ “ఈ సంవత్సరం ఒక విశిష్టమైనటువంటి ఏడాది గా ఉండింది; దీనికి కారణం మీరంతా కలసి వోకల్ ఫార్ లోకల్ ప్రచార ఉద్యమాన్ని గొప్ప గా విజయవంతం అయ్యేటట్టు చేయడమే.

స్థానికంగా తయారైన వస్తువుల ను కొనుగోలు చేయడం ద్వారా, నూతన సంవత్సరం తన సరిక్రొత్త కాంతి ని వ్యాపింప చేసింది.

అభివృద్ధి చెందిన భారతదేశాన్ని ఆవిష్కరించడం కోసం రాబోయే సంవత్సరాల లో సైతం ఇదే విధమైనటువంటి ఉత్సాహం తో స్థానిక ఉత్పాదనల కు మనం అండగా నిలబడతామని సంకల్పాన్ని చెప్పుకొందాం రండి” అని పేర్కొన్నారు.

“ప్రపంచ వ్యాప్తం గా నూతన సంవత్సరాన్ని వేడుక గా జరుపుకొంటున్న నా కుటుంబ సభ్యులు అందరి కి క్రొత్త ఏడాది శుభాకాంక్షలు. ఈ సంవత్సరం ఒక విశిష్టమైనటువంటి ఏడాది గా ఉండింది; దీనికి కారణం మీరు అందరు కలసి వోకల్ ఫార్ లోకల్ ప్రచార ఉద్యమాన్ని గొప్పగా విజయవంతం చేయడమే. స్థానికం గా తయారు అయినటువంటి ఉత్పాదనల ను కొనుగోలు చేయడం ద్వారా, నూతన సంవత్సరం ఒక కొత్త తళుకుల ను విస్తరింప చేసింది.


అక్షరాల తోవ 6వ వార్షికోత్సవం సందర్భంగా....

**అక్షరాల తోవ పురస్కారం-2024**

మూడు ఉత్తమ కథలకు సమాన బహుమతులు :
ఒక్కో కథకు 2000/- నగదు మరియు అక్షరాల తోవ పురస్కారం

ప్రతి సం॥ము జరిగే ఈ కథల పోటీల్లో...

నిబంధనలు :

మనసును తాకాలి
మధురానుభూతిని కలిగించాలి
నాలుగు కాలాల పాటు
పాఠకుల హృదయాల్లో నిలిచే
సరికొత్త కథలకు మాత్రమే ప్రాధాన్యత.

- నవ్యత, సృజనాత్మక కలిగిన కథలు మాత్రమే ఈ పోటీకి తీసుకోబడును.
- సామాజిక అంశమేదైనా వస్తువుగా స్వీకరించవచ్చు.
- కథలను డి.టి.పి. చేసి పంపించాలి. (ఎ4 సైజులో 5 పేజీలు దాటరాదు) (చేతి రాత కథలు తిరస్కరించబడును.)
- ఇంతకు ముందు ఎక్కడా ప్రచురితం అయిన కథలు కాకుండా ఈ పోటీ కోసం ప్రత్యేకంగా రాసినదై ఉండాలి.
- ఒక రచయిత ఒక్క కథ మాత్రమే పంపించాలి.
- రచన దేనికి అనుకరణ, అనుసరణ కాదని హామీపత్రం జత చేయాలి. రచయిత వివరాలు హామీపత్రంలోనే పేర్కొనాలి.
- ఈ పోటీకి సంబంధించి న్యాయ నిర్ణేతదే తుది నిర్ణయం. ఎటువంటి ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు.
- మీ కథలను 30 నవంబర్ 2023వ తేదీ లోపు క్రింద తెలిపిన చిరునామాకు పోస్ట్ / కొరియర్ ద్వారా మాత్రమే పంపించాలి.

సదా సాహిత్య సేవలో...
అక్షరాల తోవ ఖమ్మం
రి.నెం. 339/2018

నామా పురుషోత్తం - 9866645218
దాసరోజు శ్రీనివాస్ - 9010972169
రాచమళ్ళ ఉపేందర్ - 9849277968

మీ కథలను పంపాల్సిన చిరునామా :
రాచమళ్ళ ఉపేందర్, స్టార్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, శాంతిలాడ్జి ఎదురుగా, స్టేషన్‌రోడ్, ఖమ్మం - 507001.
సెల్ : 9849277968


# ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డికి నాయీ బ్రాహ్మణుల సంపూర్ణ మద్దతు



హైదరాబాద్, నవంబర్ 14: ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కి కొత్తపేట డివిజన్ నాయీ బ్రాహ్మణ సంఘం సంపూర్ణ మద్దతు తెలిపింది. కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ సంఘం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటుగా ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు తామంతా మద్దతు ఇస్తున్నామని వెల్లడించారు. కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తామని , సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, విశ్వేశ్వర్‌రెడ్డి, రాగిరి ఉదయ్ గౌడ్, నాయీ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు భాస్కర్, స్వామి, మహేష్‌కుమార్, భీమా, మురళి, ప్రవీణ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.


**ఆహ్వానము**

సౌమిత్రి పబ్లికేషన్స్, సికింద్రాబాద్ వారు
తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక సంస్థ
సౌజన్యంతో నిర్వహించు

**పుస్తకావిష్కరణ**

జీవన చదరంగం
కూర చిదంబరం అభినందన సంచిక
అనుభవాలు-పాఠాలు

(తేదీ : 17 నవంబర్ 2023, శుక్రవారము, సా॥ 6:00గం॥లకు రవీంద్ర భారతి సమావేశ మందిరం, హైదరాబాద్.)

ముఖ్య అతిథి : డా॥ కె.వి. రమణాచారి, ఐ.ఏ.ఎస్. (రి)
తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారు.

సభాధ్యక్షులు : డా॥ బైస దేవదాసు,
సంపాదకులు 'నేటి నిజం' దినపత్రిక

విశిష్ట అతిథులు : గౌ॥ శ్రీ బొగ్గారపు దయానంద్, యం.యల్.సి. గారు
శ్రీ విహారి గారు, ప్రముఖ కవి, సాహితీవేత్త, సమీక్షకులు
శ్రీ సుధామ గారు, సాహితీ సుధానిధి

ఆత్మీయ అతిథులు : శ్రీ కడారు సత్యమూర్తి గారు
అధ్యక్షులు: అఖిల భారతీయ భాషా సమ్మేళన్ , తెలంగాణ శాఖ
శ్రీ తంగిరాల చక్రవర్తి గారు, కవి సాహితీ వేత్త, సమీక్షకులు
శ్రీ సి.ఎ. బి.చక్రపాణి గారు
అధ్యక్షులు: శ్రీ వాసవీ లలిత కళా సమితి (అవోపా)

సౌమిత్రి పబ్లికేషన్స్, సికింద్రాబాద్

# మోసపూరిత పార్టీలను నమ్మితే గోసలు తప్పవు

## -బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు

## -పలు గ్రామాలలో విస్తృత ప్రచారం

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, మోసపూరిత పార్టీలను నమ్మితే గోసలు తప్పవని బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు.

వేములవాడ రూరల్ మండలం వట్టెంల, ఫాజుల్ నగర్, తుర్కాషి నగర్, నమిలిగుండు పల్లి గ్రామాల్లో జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవ రెడ్డి, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్ళీ చీకటి రోజులు చూడాల్సి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ 3గంటలే కరెంట్ ఇస్తామంటుందని, మరి 3గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలో, 24గంటలు కరెంట్ ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలో ఆలోచించుకోవాలని సూచించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని, రాబోయే రోజుల్లో గ్రామాలు ఇంకా అభివృద్ధి చెందాలన్నా, ప్రజల బ్రతుకులు మారాలన్నా మళ్ళీ బిఆర్ఎస్ పార్టీకే అధికారం ఇవ్వాలని సూచించారు. వేములవాడ వ్యవసాయ సహకార సంఘంలో ఒక సీజన్ లో ఆనాడు 3వేల క్వింటాల్ల వరి ధాన్యం పండితే, నేడు 3లక్షల క్వింటాల్లా ధాన్యం పండుతుందని, ఇది తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘనత అని అన్నారు. అభివృద్ధి చేయాలనే ఆశయంతో ముందుకు వస్తున్నానని ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే వేములవాడ రూరల్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గెలిచిన వెంటనే ఫాజుల్ నగర్-తుర్కాషి నగర్ రోడ్డుకు మొదటి ప్రాధాన్యతగా రోడ్డు నిర్మాణానికి కృషి



చేస్తానని, రోడ్డు పూర్తి చేసిన తర్వాతే గ్రామంలో అడుగుపెడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఏష తిరుపతి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, ప్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కటకం మల్లేశంతో పాటు రూరల్ మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు యామ తిరుపతి, వేణు యాదవ్, హుస్సేన్, శ్రీను మల్లేశం, లక్ష్మణ్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 3 గంటల ప్రభుత్వమా 24 గంటల ప్రభుత్వమా మీరే తేల్చుకోండి.. సీఎం కేసీఆర్..

మహబూబాబాద్, నవంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసిఆర్ పాల్గొని జనాలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేసిఆర్ కు పనిలేదు. 24 గంటలు ఇచ్చి కరెంట్ వేస్ట్ చేస్తుండు అని, మూడు గంటలు చాలు అంటున్నాడు రేవంత్ ,మరి మీకు 3 గంటలు కరెంట్ ఇచ్చే గవర్నమెంట్ కావాలా లేక 24 గంటల కరెంట్ ఇచ్చే ప్రభుత్వం కావాలా మీరే తేల్చుకోండి అని అన్నారు.ఉద్యమంలో చాలాసార్లు పాలకుర్తికి వచ్చినప్పుడు ఎస్.ఆర్.ఎస్. పీ నీళ్లు రాకుండే, దేవాదుల కంప్లీట్ కాలేదని,ఇప్పుడు ఇవన్నీ చేయడంతో లక్షా 35వేల ఎకరాల్లో పంటలు పడుతున్నాయని ,24 గంటల కరెంట్ ఇస్తున్నాం. రైతు బంధు ఇస్తున్నాం. రైతు బీమా ఇస్తున్నాం అని అన్నారు.దయాకర్ రావు గెలిస్తే రైతుబంధు 16వేలు అవుతుంది. కాంగ్రెస్ గెలిస్తే మొత్తం మాయమవుతుంది. దళిత బంధు వలె గిరిజన బిడ్డలకు కూడా గిరిజన బంధు తప్పకుండా అమలు చేస్తాం.10 శాతం రిజర్వేషన్లు పెంచుకున్నం అని అన్నారు. దయాకర్ రావు ఇంజనీరింగ్ కాలేజీ కావాలన్నడు. ఆయన్ను గెలిపించు కొండి.కాలేజీ ఎలాగైనా సాధిస్తాడు .అమెరికా నుంచి విమానంలో వచ్చి మురిపించెటోడు మనకు టోపి పెడుతారు,మీకోసం కొట్లాడేటోడు దయాకర్ రావుని 30వ తేదీన యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క ఓటు పోల్ చేయించి మన తెలంగాణ తెచ్చిన పార్టీకి కారు గుర్తుకే ఓటేసి బీఆర్ఎస్ ను గెలిపించాలని కోరుతున్నాను.

# విద్యార్థుల భవితకు బంగారు బాటలు వేస్తా

## -బీజేపీ అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు

## -సంకేపల్లి, రుద్రవరం, అనుపురం గ్రామాల్లో ప్రచారం



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ఆరేపల్లి, సంకేపల్లి, రుద్రవరం, అనుపురం గ్రామాలలో మంగళవారం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గంలో ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తానని, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా వేములవాడ పట్టణంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో సిరిసిల్లకు దీటుగా కార్పొరేట్ కాలేజీలను ఏర్పాటు చేసి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తానన్నారు. ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని, కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి బుర్ర శేఖర్, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం మధు, యువ కార్యవర్గ సభ్యులు జింక అనిల్, యువమోర్చా అధ్యక్షులు అరవింద్, మండల ఉపాధ్యక్షులు రెడ్డి వేణి రాజు, మండల బిజెపి శ్రేణులు, అన్ని గ్రామాల ప్రజలు యువత మహిళలు పాల్గొన్నారు.

# ఆరు నెలల్లో అందుబాటులోకి వ్యాయామ పరికరాలు, వాకింగ్ ట్రాక్

## - బీఆర్ఎస్ చెల్మెడ లక్ష్మీ నరసింహా రావు

## -మార్నింగ్ వాకర్స్ తో 'చెల్మెడ' మమేకం

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మార్నింగ్ వాకర్స్ ను మంగళవారం వేకువజామున బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు కలిశారు. ఈ సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్స్, వ్యాయమ పరికరాలు సరిగ్గా లేవని, మహిళలకు ప్రత్యేక ట్రాక్ ఉంటే బాగుంటుందని చల్మెడ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో వ్యాయామానికి సంబంధించిన పరికరాలు, వాకింగ్ ట్రాక్స్ నిర్మాణం కొరకు రూ.2కోట్లు మంజూరై, ఎన్నికల కోడ్ వల్ల పనులు నిలిచిపోయాయని, ఎన్నికల ముగిసిన ఆరు నెలల్లోపు పనులు పూర్తవుతాయని అన్నారు. అట్లాగే పట్టణంలో 5ఎకరాల్లో మినీ స్టేడియం నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఎన్నికల తర్వాత ప్రారంభించడానికి సిద్ధమవుతోందని, వీటితో పాటు వాకర్స్ కు సంబంధించిన పెండింగ్ పనులను ఏడాది లోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి చేయాలనే ఆశయంతో మీ ముందుకు



వస్తున్నానని, అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సమీపంలో ఉన్న హోటల్ లో స్థానికులతో కలిసి టీ త్రాగారు. అంతకుముందు వాకర్స్ ను కలిసేందుకు చల్మెడ బుల్లెట్ వాహనంపై రావడం చూపరులను ఆకట్టుకుంది. ఆయన వెంట ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, బి.ఆర్.ఎస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, గజానంద రావు, నరాల దేవేందర్, గోపు బాలరాజు, గూడూరి మధు, ముప్పిడి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు లాయక్ పాషా, వాకర్స్ బూర సదానందం తదితరులు ఉన్నారు.

# చందుర్తి మండలంలో డాక్టర్ గోలి మోహన్ ప్రచార జోరు

## -మంగళ హారతులతో మహిళల ఘన స్వాగతం

## -అడుగడుగునా 'జనం' నీరాజనం



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 14:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గమైన చందుర్తి మండలం నర్సింగాపూర్, గోస్కురావు పల్లె గ్రామాలలో బుధవారం బీఎస్పీ అభ్యర్థి డాక్టర్ గోలి మోహన్ రోడ్ షో ద్వారా ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన డాక్టర్ గోలి మోహన్ కు మహిళలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ చందుర్తి మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలు ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే, పల్లెలకు కొత్త శోభను తెస్తానని తెలిపారు. పిల్లల పిల్లల భవిష్యత్తు కోసం ఉద్యోగాలను ఇప్పిస్తానని, చదువు, ఉద్యోగాలకు విదేశాలకు పంపడానికి సహకరిస్తానని తెలియజేశారు.

# నిజామాబాద్‌లో అభివృద్ధి కంటే అవినీతి పది రెట్లు ఎక్కువ.. షబ్బీర్ అలీ



నిజామాబాద్, నవంబర్ 14:నిజామాబాద్ అర్బన్ లో అభివృద్ధి కంటే పది రెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఇవాళ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని చంద్ర శేఖర్ కాలనీలో ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ బట్టలను ఇస్త్రీ చేస్తూ టీ పాయింట్ వద్ద చాయ్ చేస్తూ వినూత్న రీతిలో ప్రచారం చేపట్టి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత కూడా రాష్ట్ర పరిస్థితి మారలేదన్నారు. రాష్ట్రం సిద్ధించి తొమ్మిదేళ్లు అవుతున్నా యువత నిరుద్యోగంతో మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వాడవాడలా తిరుగుతూ ప్రజల సమస్యలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. సమస్యలన్నీ తీరాలంటే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని అన్నారు.

ఓటర్లను కలుస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని షబ్బీర్ అలీ కోరారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల గురించి వివరించారు. అర్హులందరికీ ఫించన్? రావడం లేదన్నారు. లబ్ధిదారులకు తెల్లరేషన్? కార్డులు ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్?కి నిజామాబాద్ కంచుకోటలా ఉందన్నారు. పాదయాత్రలో సర్వ కుల, మతాల ప్రజలు బ్రహ్మరథం పడుతూ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తహర్ బిన్ హందన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ ఓఴఅ ఆకుల లలిత, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జాతీయ సమన్వయకర్త నిహార్, ఔజఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్, జిల్లా ఔజఎ అధ్యక్షులు వేణు,స్వామి గౌడ్, సబర్, నూర్, ప్రవీణ్ గౌడ్, సత్యనారాయణ యాదవ్, ప్రకాష్ గౌడ్, తతిదరులు పాల్గొన్నారు.

# ఈ-కామర్స్ వృద్ధికి ఊతమిచ్చేలా త్వరలో నూతన విధానం

న్యూఢిల్లీ, నవంబర్ 14:ఈ-కామర్స్‌లో విప్లవాత్మక మార్పులకు ఊతమిచ్చేలా సమగ్ర ఈ-కామర్స్ విధానం, నిబంధనలను ప్రవేశపెట్టనున్నట్టు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. అఖిల భారత వ్యాపారుల సమాఖ్య (సీఏఐటీ) చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న అంశాలను పొందుపరచడంతో పాటు అన్ని వర్గాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ఈ-కామర్స్ విధానాన్ని కేంద్రం త్వరలో వెల్లడిస్తుందని మంత్రి ప్రకటించారు. సీఏఐటీ సెక్రటరీ జనరల్ ప్రవీణ్ ఖండేల్వాల్‌తో పీయూష్ గోయల్ భేటీ ముగిసిన అనంతరం ఈ-కామర్స్ విధానంపై ప్రకటన వెలువడింది.

ఇక పీయూష్ గోయల్ ప్రస్తుతం ఇండో పసిఫిక్ ఎకనమిక్ ఫోరం సమావేశాల్లో పాల్గొనేందుకు అమెరికా పర్యటనలో ఉన్నారు. మంత్రి భారత్ తిరిగివచ్చిన వెంటనే నూతన ఈ-కామర్స్ విధానం, నిబంధనలను ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉంది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, రిలయన్స్, టాటాక్లిక్, మీషో, స్నాప్‌డీల్, షిప్ రాకెట్ వంటి ఈ-కామర్స్ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో ప్రభుత్వం ఇప్పటికే సంప్రదింపులు జరిపిన మీదట ఈ-కామర్స్ విధానానికి తుదిమెరుగులు దిద్దారు.ఆరు కీలక అంశాలపై ఏకాభిప్రాయం సాధించడంతో పాటు ఈ-కామర్స్ రంగం కొత్తపుంతలు తొక్కేందుకు నూతన పాలసీ ఊతమిస్తుందని భావిస్తున్నారు. వినియోగదారులు, చిరు వ్యాపారుల ప్రయోజనాలనూ పరిరక్షించేలా విధానానికి రూపకల్పన చేసినట్టు చెబుతున్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు..

## -రిషి ద ప్లే స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం




కరీంనగర్, నవంబర్ 14:(నేటినిజం ప్రతినిధి) నేటి బాలలే రేపటి పౌరులని.. నవ భారత నిర్మాతలని.. వారి బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు.. ఉపాధ్యాయులు కలిసి కట్టుగా తోడ్పాటు నందించాలని రిషి విద్యాసంస్థల చైర్మన్ కామరుపు చెన్నప్ప అన్నారు. మంగళవారం నవంబర్ 14 దివంగత మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించు కుని నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల రిషి ద ప్లే స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కామరుపు చెన్నప్ప మాట్లాడుతూ నేమన జీవితంలో అందమైనది.. అద్భుతమైనది.. మళ్ళీ రానిది.. మళ్ళీ మళ్ళీ కావాలనుకునేది బాల్యమని అన్నారు. అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరమన్నారు. అభం, శుభం తెలియని ఆ పసి మనుసులు, పూతోటలో అప్పుడే విరబుసిన పువ్వులుగా అభివర్ణించారు. బాలల జీవితం బానిస జీవితం కాకుండా సమాజాన్ని మేల్కొలపాలని పిలుపునిచ్చారు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుటకై ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. విద్యా నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు రేపటి ఉజ్వలమైన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు స్వయం పరిపాలన దినోత్సవం తోడ్పాటు నందిస్తుందని కామారపు చెన్నప్ప అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంప్రదాయ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసే రోజు వారి కార్యకలాపాలు అన్నింటిని మహిళా టీచర్లు పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ కౌశల్ కామరుపు, అడ్మిన్ రజిత, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

# పెట్టుబడులకు స్వర్గధామం ఆంధ్రప్రదేశ్ : మంత్రి అమర్‌నాధ్




న్యూఢిల్లీ, నవంబర్ 14:భారత్ లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్గధామం అని ఆ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మంగళవారం ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో 'ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్‌ఫెయిర్ 2023'లో ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌ను ప్రారంభించిన ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అత్యంత వేగంగా పారిశ్రామిక ప్రగతి సాధిస్తోందని వెల్లడించారు.

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను ఆకర్షించడానికి అన్ని విధాల ప్రయత్నిస్తోందని, సకల సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా 4 సీపోర్టులతో పాటు 10 కొత్త ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం ద్వారా సముద్ర తీర ప్రాంతాభివృద్ధి త్వరిత గతిన సాధిం చేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్రం పర్యాటక రంగంలో అత్యధిక సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించా రు. 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్' ద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లా తన ఉనికిని చాటుకుంటోందని వ్యాఖ్యానించారు. హైదరాబాద్-బెంగళూరు, విశాఖపట్నం-చెన్నై, బెంగళూరు-చెన్నై పారిశ్రామిక కారిడార్లు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయని స్పష్టం చేశారు. ఈ మూడు ఇండస్ట్రియల్ కారిడార్లలో 45 వేల ఎకరాలకు పైగా భూమి పరిశ్రమల స్థాపనకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. విస్తారమైన సముద్ర తీరం కలిగిన రాష్ట్రంలో అనేక రకాల పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి తగిన అవకాశాలున్నాయని తెలిపారు.

అత్యుత్తమ సౌకర్యాల కల్పనతో పెట్టుబడులు, పరిశ్రమలను ఆకర్షించి, యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో తమ శాఖ ముందుకు సాగుతోందన్నారు. దేశ టెక్స్టైల్స్ ఎగుమతిలో 13 శాతం రాష్ట్రం నుంచి జరుగుతోందని వెల్లడించారు. 42వ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలో 500 చ.మీ విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఏపీ పెవిలియన్‌లో లేపాక్షి, ఆప్కో, గిరిజన్ కార్పొరేషన్ (జీసీసీ) తదితర స్టాళ్లను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.నవంబర్ 14 నుండి 27 వరకు న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో ఈ ట్రేడ్ ఫెయిర్ జరగనుంది. ఈ కార్యక్రమంలో కే.సునీత, ప్రిన్సిపల్ సెక్రెటరీ, హ్యాండ్లూమ్స్ ఒ టెక్స్టైల్స్ డిపార్ట్మెంట్, హిమాన్షు కౌశిక్, అడిషనల్ రెసిడెంట్ కమిషనర్, ఆంధ్రప్రదేశ్ భవన్, మోపర్తి సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్, ఏ.పీ. పరిశ్రమల శాఖ, భాను సాయి ప్రతాప్, టెక్నికల్ హెడ్, ఏ.పీ. పరిశ్రమల శాఖ, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలు రాసే ఉద్యోగార్థుల డ్రెస్‌కోడ్‌లో మార్పులు..

## పుస్తె, మెట్టెలకు అనుమతించిన కర్ణాటక సర్కార్

బెంగళూరు, నవంబర్ 14: వివిధ ఉద్యోగాల కోసం పరీక్షలు రాసే ఉద్యోగార్థుల డ్రెస్ కోడ్‌లో కర్ణాటక ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. తల భాగాన్ని పూర్తిగా కప్పి ఉంచే టోపీలు, దుస్తులను అనుమతించబోమని కర్ణాటక ఎగ్జామినేషన్ అథారిటీ తేల్చి చెప్పింది. పరీక్షల్లో బ్లూటూత్ పరికరాలు ఉపయోగించి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తాజా ఉత్తర్వుల్లో ఐఇం పేర్కొన్నది.ఉద్యోగ నియామక బోర్డులు, కార్పొరేషన్ నియామక పరీక్షల్లో తలను కప్పి ఉంచే అన్ని రకాల దస్తులను నిషేధిస్తున్నట్లు ఐఇం తెలిపింది. అయితే, పరీక్షలకు హాజరయ్యే మహిళా అభ్యర్థులు మంగళసూత్రం ధరించవచ్చని, అదేవిధంగా కాలి మెట్టెలు కూడా ధరించవచ్చని స్పష్టం చేసింది. వివాహిత మహిళలు పరీక్షలకు హాజరైతే గతంలో మంగళసూత్రాలు, కాలి మెట్టెలు, ఉంగరాలను అనుమతించేవారు కాదు. రైట్ వింగ్ సంస్థల నిరసనల నేపథ్యంలో తాజాగా వాటిని పరీక్షా సంఘం అనుమతించింది. హిజాబ్ తరహా వస్త్రాలను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని తెలిపింది.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com